ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 మహబూబాబాద్
గురువారం 24, ఆగస్టు 2017





అక్షర వాచస్పతి స్మరణలో..

నేడు దాశరథి రంగాచార్య 89వ జయంతి

వేడుకలకు సిద్ధమవుతున్న చిన్నగూడూరు

తరలి రానున్న సాహితీవేత్తలు..

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్

8

ఆంధ్రజ్యోతి ఫోకస్ focus



ఉదయం 10:58 గంటలకు ఎస్సారెస్పీ కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

కృష్ణా.. కృష్ణా..



వీరు మారరు..!

3

రైలు రెండున్నర గంటల ఆలస్యంతో ఆఫీసులు వెలవెల

మధ్యాహ్నం దాక అయోమయంలో ప్రజలు

జిల్లా కేంద్రమైనా మారని ఉద్యోగుల తీరు

'ఉన్నతుల' బాటలోనే కిందిస్థాయి సిబ్బంది..

కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలు ఆలస్యంగా రావడంతో ఆదరా బాదరగా ఆటోల్లో కార్యాలయాలకు చేరుకుంటున్న ఉద్యోగులు





ఉదయం 10:50 గంటలకు మహబూబాబాద్‌లోని జిల్లా సమాఖ్య కార్యాలయం

20 సెంటర్ స్ప్రెడ్‌లో..


రావయ్యా.. గణపయ్య

వినాయక చవితి ఉత్సవాలకు వాడవాడలా వెలుస్తున్న మండపాలు

ఊపందుకున్న విగ్రహాల కొనుగోళ్లు

ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం

ఆదిదేవుడు.. లంబోదరుడు.. గణపయ్య.. గణేషుడు.. ఇలా ఏ పేరుతో పిలిచినా పలికి, భక్తకోటికి ఎదురయ్యే విఘ్నాలను పటాపంచలు చేసే కృపామయుడు వినాయకుడు. తమ మొర ఆలకించి, కోర్కెలు తీర్చే దైవానికి వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వాడవాడలా గణపతి మండపాలు వెలిశాయి.. నేటి సాయంత్రం కల్లా విగ్రహాలు కొని, మండపాల వద్దకు చేర్చడంపై భక్తులు దృష్టిసారించారు. ఈనేపథ్యంలో వరంగల్ నగరంలోని ఎంజీఎం రోడ్‌లో వినాయక విగ్రహాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. మొత్తంమీద సర్వత్రా వినాయక చవితి సందడి సంతరించుకుంది.



మహబూబాబాద్‌లో వినాయక మండపాన్ని సిద్ధం చేస్తున్న భక్తులు

వ్యవసాయ పరికరాలకు రూ.8.66 కోట్లు మంజూరు

20

25లోగా యంత్రాలకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి చత్యనాయక్

సబ్సిడీ గొర్రెల విక్రయం

8

మెయిన్‌లో..

తృటిలో తప్పించుకున్న ఎన్డీ సూర్యం, శ్యాం దళాలు

కొత్తగూడ అడవిలో కొనసాగుతున్న పోలీసుల కూంబింగ్



గిరిజన వర్సిటీ సాధనకు పోరాడిన

స్థల ఏర్పాటుపై అధికారులదే తుది నిర్ణయం..

ఇప్పుడు నా దిష్టిబొమ్మల దహనం ఎంత వరకు సమంజసం..?!

రాజకీయ దురుద్దేశంతో చేసే ఘటనలు సరికావు

ఎంపీ సీతారాంనాయక్

2

బడి మానేసిన వారిని..
బడిలో చేర్పించాలి..

డీఈవో నాగేశ్వర్‌రావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించే విధంగా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారి నాగేశ్వర్ రావు అన్నారు. మహబూబాబాద్‌లోని గుమ్మడూరు ప్రాథమిక పాఠశాలలో చైల్డ్‌లైన్ 1098 ఆధ్వర్యంలో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ ఆపద సమయంలో బాలల తప్పిపోయినపుడు, భిక్షాటన చేసేబాలలు, అనాథబాలలు, బడిబయట ఉన్న పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు జరుగుతున్న క్రమంలో 1098 నెంబరుకు సమాచారమివ్వాలని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హల్యానాయక్, చైల్డ్‌లైన్ 1098 జిల్లా కో-ఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్, సిబ్బంది అరుణ, ఉమారాణి, వెంకటేష్, అనిల్ కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ గుమ్మడూరు పాఠశాలలో మొక్కలు నాటుతున్న డీఈవో

శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరపాలి

అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి : జేసీ దామోదర్ రెడ్డి



మహబూబాబాద్ సమావేశంలో మాట్లాడుతున్న జేసీ దామోదర్ రెడ్డి

మహబూబాబాద్ టౌన్ : జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కట్కూరి దామోదర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, మునిసిపాలిటీ, విద్యుత్, రెవెన్యూ, రవాణా, ఎక్సైజ్, వైద్య, ఆర్‌అండ్‌బీ, అగ్నిమాపక శాఖల అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా ఆవిర్భవించగా తొలిసారి నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా 2వేల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు చెప్పారు. మట్టివిగ్రహాలను ఏర్పాటు పర్యావరణం పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రతీ జిల్లా శాఖ నుంచి ఒకరిని నోడల్ అధికారిగా ఎంపిక చేసుకొని ఎప్పటికప్పుడు ఉత్సవాలను పర్యవేక్షించాలన్నారు. విగ్రహప్రతిష్ఠాపన నుంచి నవరాత్రులు పూర్తయ్యేంత వరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. చెరువుల వద్ద లైటింగ్, బారికేడ్లు, రోడ్ల మరమ్మతులు, క్రేన్లు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్ మండలాల పరిధిలో ప్రత్యేకమైన సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ తీగలు కిందికి ఉన్న, రోడ్లు సరిగలేని ప్రాంతాల్లో మునిసిపల్, విద్యుత్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. తొర్రూరు, మరిపెడ, డోర్నకల్, గూడూరు మండల కేంద్రాల్లో అవసరం ఉన్న చోట ప్రత్యేకంగా నిమజ్జనం రోజు మూడు క్రేన్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వినాయకచవితి వేడుకను ఎస్పీ సంధర్యిస్తు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వినాయకచవితి, బక్రీద్ పండుగలు ఒకేసారి రావడంతో ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలన్నారు. ఎస్పీ కోటిరెడ్డి రెడ్డి మాట్లాడుతూ పట్టణ, గ్రామాల చెరువులు, కూడళ్ల వద్ద ప్రత్యేక పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తు శాంతిభద్రతలను కాపాడేందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ పి.రాంబాబు, డీపీవో చత్రునాయక్ పాల్గొన్నారు.

వడ్డీరేట్లు తగ్గాయి..

వ్యాపార వర్గాలు సద్వినియోగం చేసుకోవాలి..

వరంగల్ ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ అమర్‌నాథ్

మహబూబాబాద్ అగ్రికల్చర్ : ఎస్‌బీఐ బ్రాంచిల్లో వడ్డీరేట్లు తగ్గాయని వ్యాపారవర్గాలు, ఇతర వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ అమర్‌నాథ్ కోరారు. మహబూబాబాద్‌లోని ఇందిరా గాంధీచౌక్ ఎస్‌బీఐ బ్రాంచిలో వ్యాపారులు, డిజిటల్ ప్రొడక్ట్స్‌పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. ఎస్‌బీఐ పరిధిలో గతంలో 14 శాతం వడ్డీ ఉండగా 11.5 శాతానికి తగ్గించారని తెలిపారు. ఈ వడ్డీశాతాన్ని ఉపయోగించుకోవాలన్నారు. స్వైపింగ్ మిషన్లపై ఎలాంటి చార్జీలు విధించడం లేదని, అన్ని వర్గాలు స్వైపింగ్ మిషన్‌లు ఉపయోగించాలని కోరారు. దేశంలో డిజిటల్ అభివృద్ధి వ్యాప్తి కారణంగా బ్యాంకుల్లో ఓచర్ రాయకుండా నేరుగా గ్రీన్‌కార్డుల ద్వారా జమ చేసుకోవాలని, అందుకోసం గ్రీన్‌కార్డులు ప్రతిఒక్క ఖాతాదారుడు తీసుకోవాలని కోరారు. అలాగే మొబైల్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సిస్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇందిరాగాంధీ చౌక్ ఎస్‌బీఐ శాఖ మేనేజర్ బి.డేవిడ్ విల్సన్, నెహ్రూచౌక్ బ్రాంచి మేనేజర్ జేవీ.సత్యనారాయణ, ఎస్‌బీఐ జిల్లా అధికారి నరేందర్, ఏడీవీ మేనేజర్ టి.చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లోని ఎస్‌బీఐలో వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ అమర్‌నాథ్

ఆదివాసీలపై పోలీసుల
దాడులు ఆపాలి..

సీఎం నియంత పోకడలపై ఉద్యమాలు

ఎన్డీ జిల్లా అధికార ప్రతినిధి చిన్న చంద్రన్న

మహబూబాబాద్‌టౌన్ : గత పది రోజులుగా ఆదివాసీ గ్రామాల ప్రజలపై పోలీసులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాటిని వెంటనే ఆపాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి పాయం చిన్నచంద్రన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్డీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం జిల్లా గుండాలగడ్డ మండలం, పోతిరెడ్డిగూడెం గ్రామంలో పోలీసులు ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్న అజ్ఞాత నేత సూర్యం రమేష్ అలియాస్ లింగన్నను పట్టించాలని బెదిరిస్తున్నారని చెప్పారు. అలాగే మరికొంత మంది ఇళ్లపై దాడులు చేసి ఇళ్లలో ఉన్న పుస్తకాలను ఎత్తుకెళ్లారని ఇది అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ఇళ్లపై దాడులు నిర్వహిస్తూ బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. న్యూడెమోక్రసీని టార్గెట్ చేస్తూ అణచివేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. తప్పుడు కేసులు బనాయిస్తూ బెదిరింపులకు గురిచేస్తే పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. అనేక ఏళ్ల నుంచి ఎన్డీ రహస్య దళాలు ఉన్న విషయం ముఖ్యమంత్రికి తెల్వదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఖమ్మంలో అప్పటి తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్‌కు వెన్నుదండుగా నిలిచింది ఎన్డీ కాదా అని నిలదీశారు.

జేఏసీ చైర్మన్ కోదండరాం స్ఫూర్తి యాత్రను అడ్డుకుని అరెస్టు చేశారని ప్రశ్నించే గొంతుకలను పాలకులు నొక్కుతు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. కేసీఆర్ నియంత పోకడలకు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. దశలవారి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోలీసుల దాడులు ఆపకుంటే ప్రజాఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జగన్న, నందగిరి వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య పాల్గొన్నారు.



సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి చిన్నచంద్రన్న

గిరిజన వర్సిటీ సాధనకు పోరాడిన

స్థల ఏర్పాటుపై అధికారులదే తుది నిర్ణయం..

ఇప్పుడు నా దిష్టిబొమ్మల దహనం ఎంత వరకు సమంజసం..?!

రాజకీయ దురుద్దేశంతో చేసే ఘటనలు సరికావు

ఎంపీ సీతారాంనాయక్

ఆంధ్రజ్యోతి-మహబూబాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రొఫెసర్‌గా ఉన్న తాను గిరిజన వర్సిటీ కోసం పోరాడి సాధించుకున్నామని మానుకోట ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యూనివర్సిటీని ఆంధ్ర ప్రాంతంలో నెలకొల్పే ప్రయత్నం చేసినప్పుడు కూడా వ్యతిరేకించి తెలంగాణ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని ప్రయత్నించినట్లు చెప్పారు. మహబూబాబాద్ 'ఆంధ్రజ్యోతి'తో బుధవారం ఎంపీ ప్రత్యేకంగా మాట్లాడారు. అత్యధికంగా గిరిజనులు నివసించే ప్రాంతం తెలంగాణలో గిరిజనయూనివర్సిటీని నెలకొల్పాలని గత పదేళ్లుగా సదస్సులు, సమావేశాలు నిర్వహించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. రాష్ట్రం ఆవిర్భవించాక తెలంగాణలో నెలకొల్పడానికి ఒప్పుకున్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, హార్టికల్చర్ యూనివర్సిటీ, ట్రైబల్ యూనివర్సిటీ, ఉక్కు కర్మాగారం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మూడు సంవత్సరం నిమ్ము కునీరెత్తన్నట్లు ప్రవర్తించిందని చెప్పారు. పార్లమెంట్‌లో అనేక మార్లు తెలంగాణకు రావల్సిన సంస్థల గురించి కొట్లాడి గిరిజన విశ్వవిద్యాలయం సాధించామని చెప్పారు. అయితే మహబూబాబాద్ నుంచి గిరిజన యూనివర్సిటీని తరలిస్తున్నారన్న వార్తల్లో నిజంలేదని ఇక పూర్తిస్థాయిలో కేంద్రం నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. మూడు సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంపై మాట్లాడని కాంగ్రెస్, బీజేపీలు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. గిరిజన యూనివర్సిటీ ఎక్కడ ఏర్పాటు చేయాలని, అనుకూలమైన ప్రాంతాన్ని గుర్తించే బాధ్యత వర్సిటీ అధికారులదేనని చెప్పారు. తమ ప్రమేయం ఏమి ఉండదని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయానికి నాంది పలికిన తన దిష్టిబొమ్మల దహనం, శవయాత్రలు నిర్వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నా ఇలాంటి సంఘటనలు సరికావన్నారు. వర్సిటీ కోసం తాను చేసిన ప్రయత్నాలు ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

కృష్ణ..కృష్ణా...!

- రైలు రెండున్నర గంటల ఆలస్యంతో ఆఫీసులు వెలవెల
- మధ్యాహ్నం దాక అయోమయంలో ప్రజలు
- జిల్లా కేంద్రమైనా మారని ఉద్యోగుల తీరు
- ఉన్నతుల బాటలోనే కిందిస్థాయి సిబ్బంది..


ఉదయం 11గంటలకు నీటిపారుదల శాఖ డీఈఈ కార్యాలయంలో ఖాళీగా ఉన్న సిబ్బంది కుర్చీలు


కృష్ణఎక్స్‌ప్రెస్ రైలు ఆలస్యంగా రావడంతో ఆదరాబాదరగా ఆటోల్లో కార్యాలయాలకు చేరుకుంటున్న ఉద్యోగులు

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి : ఆ రైలు వస్తేనే అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో పనులు ప్రారంభమై ఫైళ్లు కదులుతాయి. ఆ రైలు రాకుంటే ఆఫీసులన్నీ వెలవెలబోయి ఫైళ్లు జరగవు...పెన్నులు కదలవు.. చిరు ఉద్యోగి నుంచి మొదలు జిల్లా స్థాయి అధికారి హోదా కలిగిన వారైనా సరే రోజు రైళ్లలో అప్‌అండ్ డౌన్ చేయాల్సిందే. విధి నిర్వహణలో చిన్న ఉద్యోగులకు బాసటగా, స్ఫూర్తిగా నిలిచి కార్యాలయ పనులు చక్కబెట్టాల్సిన జిల్లా స్థాయి అధికారులు సైతం రోజు వచ్చిపోతుండడంతో కిందిస్థాయి ఉద్యోగులు కూడ వారి బాటలోనే పయనిస్తున్నారు. ఉద్యోగుల పనితీరు మార్చుకోవాలని సమయపాలన పాటించాలని కలెక్టర్ ప్రీతిమీనా పలుమార్లు హెచ్చరించినప్పటికి జిల్లా కేంద్రంలో పనిచేసే ఉద్యోగుల పని తీరులో మార్పు కన్పించడం లేదు. ఉన్నతస్థాయి అధికారుల అజమాయిషీ కరువైంది. ఏదో మారుమూల మండల కేంద్రంలోని ఉద్యోగులు అప్ అండ్‌డౌన్ చేస్తున్నారనుకుంటే పొరపాటే ఏకంగా జిల్లా కేంద్రంలో పనిచేసే ఉన్నతస్థాయి ఉద్యోగులు కూడ అప్‌అండ్‌డౌన్ చేయడం పరిపాలన సౌలభ్యానికి ఇబ్బందికరంగా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తుంటే జిల్లాలోని ఏ ప్రభుత్వ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానం అమలు కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పాలనసౌలభ్యం కోసం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో కొత్త జిల్లాల ఏర్పాటు చేసిన విషయం విదితమే. కాగా, ఉద్యోగులు రైళ్లలో అప్‌అండ్‌డౌన్ చేస్తూ ఆలస్యంగా రావడంతో కొంత మేరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తుత్తున్నాయి. సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే కృష్ణ ఎక్స్‌ప్రెస్ బుధవారం రెండున్నర గంటలు ఆలస్యం కావడంతో ఆ రైలు ద్వారా వచ్చే ఉద్యోగులు ఆలస్యంగా రావడంతో కార్యాలయాలన్నీ బోసిపోయి ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు మధ్యాహ్నం వరకు అయోమయంలో పడ్డారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి' పలు ప్రభుత్వ కార్యాలయాలను ప్రత్యక్షంగా పరిశీలన జరిపింది.

ఉదయం 10:50 గంటలకు..

జిల్లా సమాఖ్య కార్యాలయాన్ని ఉదయం 10:50 గంటలకు సందర్శించడం జరిగింది. ఓ కాల్‌సెంటర్ ఉద్యోగి, డీపీఎం మాత్రమే ఉండగా అధికారి మిగతా సిబ్బంది ఆ సమయానికి ఎవరు రాలేదు. మండల సమాఖ్య కార్యాలయంలో ఎవరు రాలేదు.

ఉదయం 10:58 గంటలకు..

ఎస్సారెస్పీ డివిజన్ కార్యాలయాన్ని ఉదయం 10:58 గంటలకు సందర్శించగా డీఈవో, డిప్యూటీ ఈఈ, పలువురు డ్రైవర్లు, అటెండర్లు ఉండగా అధికారులు సిబ్బంది ఆ సమాయానికి కార్యాలయంకు ఎవరు చేరుకోలేదు. ఆ కార్యాలయానికి ముందు మరో డీఈఈ కార్యాలయం ఉన్నప్పటికీ అది తాళం వేసే ఉంది. అధికారులెవ్వరు రాలేదు.

ఉదయం 11:00 గంటలకు..

నీటిపారుదల శాఖ (ఐబీ) డిప్యూటీ ఈఈ కార్యాలయాన్ని సందర్శించగా ఏ ఒక్క అధికారిగాని, సిబ్బందిగాని లేకుండా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. పనుల నిమిత్తం అధికారుల వద్దకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కొంతమంది వేచి చూసి వెళ్లిపోతున్నారు.

ఉదయం 11:20 గంటలకు..

జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని ఉదయం 11:20 గంటలకు సందర్శించడం జరిగింది. ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక అటెండర్ మాత్రమే ఉండగా, మిగతా సిబ్బంది, అధికారులెవరు లేరు.

ఉదయం 11:25 గంటలకు..

జిల్లా పుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో అధికారి అందుబాటులో లేరు. ఒక కంప్యూటర్ ఆపరేటర్ మాత్రమే కన్పించారు.

ఉదయం 11:28 గంటలకు..ఆదరా బాదరగ..

కృష్ణాఎక్స్‌ప్రెస్ మహబూబాబాద్‌కు ఆలస్యంగా రావడంతో వివిధ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు ఆటోల్లో ఆదరబాదరగా ఉదయం 11:28 గంటలకు కార్యాలయాలకు చేరుకోవడం కనిపించింది. సదరు రైల్‌లో దిగిన ఉద్యోగులు స్టేషన్‌కు దూరంగా ఉన్న కార్యాలయాలకు ఆటోల ద్వారా హడావుడిగా చేరుకోవడం కనిపించింది.

జిల్లా కేంద్రంగా మారినా..

మానుకోట డివిజన్ స్థాయికి నుంచి జిల్లా కేంద్రంగా మారినా అధికారుల పనితీరులో మార్పు కనిపించడం లేదు. జిల్లా కేంద్రంగా ఆవిర్భవించి దాదాపు 10 నెలలు గడుస్తున్నప్పటికీ అధికారులంతా అప్‌అండ్‌డౌన్‌లతోనే సరిపెడుతున్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని, ఉన్నతాధికారులు జిల్లా కేంద్రంలోనే ఉండి, అందరికి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ప్రీతిమీనా పలుమార్లు హెచ్చరించడం జరిగింది. దీంతో ఒక్కరిద్దరూ ఉన్నతాధికారులు నిజాయితీగా మానుకోటలోనే ఇల్లు అద్దెకు తీసుకుని కుటుంబంతో సహా ఉంటున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లాస్థాయి అధికారులు వరంగల్, హన్మకొండ, ఖమ్మం పట్టణాల్లో ఉంటూ రోజు అప్‌అండ్ డౌన్ చేస్తున్నారు. ఎక్కువ మంది ఉద్యోగులు మాత్రం వరంగల్ నుంచి కృష్ణ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చి విధులు నిర్వహించి తిరిగి అదే రైళ్లో వెళ్లిపోతున్నారు. మరికొంతమందైతే మధ్యాహ్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు తీరికగా వచ్చి విధులను మమా అనిపించి వెళ్లిపోతున్నారు. ఉద్యోగుల పనితీరుపై అజమాయిషీ కరువవ్వడంతో అప్‌అండ్‌డౌన్ యథావిధిగా కొనసాగుతోంది.

సౌకర్యాలు లేకపోవడంతోనే..

జిల్లా కేంద్రంలో ఉండేందుకు సౌకర్యాలు లేకపోవడంతోనే పట్టణ ప్రాంతాల్లో ఉంటున్నట్లు పలువురు ఉద్యోగులు చెబుతున్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం పట్టణ ప్రాంతాల్లో ఉండడం జరుగుతోందని పేర్కొంటున్నారు. ఏది ఏమైనా అందరికి ఆదర్శంగా ఉండాల్సిన అధికారులు కూడా అప్‌అండ్ డౌన్ చేయడంపై అనేక విమర్శలకు తావిస్తోంది.

జాతీయస్థాయి టెన్నికాయిడ్ పోటీలకు భవిత


భవితను సన్మానిస్తున్న సర్పంచ్ ఈశ్వరి, ఉపాధ్యాయులు

కురవి : మండలంలోని నేరడ జడ్పీఎస్ఎస్‌కు చెందిన కొలిపాక భవిత సబ్‌జూనియర్ టెన్నికాయిడ్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైంది. ఇటీవల నిజామాబాద్ జిల్లా బాల్కొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మూడవస్థానం సంపాదించిన భవితను జాతీయస్థాయి పోటీలకు ఎంపికచేశారు. సెప్టెంబర్ 2, 3, 4, 5 తేదీల్లో కేరళలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో భవిత పాల్గొననుంది. ఈ పోటీలకోసం ఈనెల 24నుంచి హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొననుంది. ఆమెను బుధవారం సర్పంచ్ ఈశ్వరికొండయ్య, హెచ్‌ఎం కైలాసం, ఉపాధ్యాయులు పల్లవి, ప్రసాద్, గోపికృష్ణ, శ్రీనివాస్, సునిత, మల్లిఖార్జున్, శంకరయ్య అభినందించారు.

సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ పోటీల అంపైర్‌గా రాజేందర్



కేసముద్రం : మండలంలోని ఇనుగుర్తి జడ్పీస్కూల్ పీఈటీ కొమ్మురాజేందర్ ఏపీ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఈనెల 27 నుంచి 30 వరకు జరిగే సౌత్‌జోన్ అంతర్ రాష్ట్రాల బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు అంపైర్‌గా ఎంపికైనట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌కుమార్, రమేష్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'నియోజకవర్గ రోడ్ల నిర్మాణానికి రూ.100కోట్లు'


బాల్నిధర్మారం వద్ద రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రెడ్యానాయక్

మరిపెడ : నియోజకవర్గంలోని గ్రామాలకు, ప్రతీ తండాకు రోడ్లు నిర్మించేందుకుగాను ప్రభుత్వం రూ.100కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రెడ్యానాయక్ తెలిపారు. 2019 ఎన్నికల వరకు నియోజకవర్గంలో ప్రతీ తండాకు తారు రోడ్లు వేస్తానని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం బాల్నిధర్మారం నుంచి తండా ధర్మారం, వయా గుర్రప్పతండా, ఎడ్జర్ల నుంచి చింతపల్లి వరకు రూ.13కోట్లతో 10 కిలో మీటర్ల డబుల్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంద కోట్లతో నియోజకవర్గంలోనే ప్రతీ తండాకు తారు రోడ్లు వేస్తామన్నారు. ఎల్లంపేట నుంచి గిరిపురం వరకు రూ.10 కోట్లతో, ఎల్లంపేట నుంచి జంగిలికొండ వరకు రూ.8కోట్లతో, పంచాయతీ రోడ్లకు రూ.72 కోట్లు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలోని 531 గ్రామాల్లో 412 తండాలున్నాయన్నారు. ఇందులో కేవలం 50 గ్రామాలకు మాత్రమే రోడ్డు సౌకర్యం లేదన్నారు. త్వరలోనే ఈ గ్రామాలకు కూడ రోడ్డు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. దసరా కల్లా మరిపెడ మండలానికి 25 రోడ్లు మంజూరి కానున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు సాగునీటిని అందిస్తామన్నారు. నాంచారిమడూర్ నుంచి మరిపెడకు ఎస్సారెస్పీ కాల్వకు సిమెంట్ పనులకు రూ.70 కోట్లు కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, ఆర్‌అండ్‌బీ డీఈ రవీందర్‌నాయక్, ఎంపీపీ తాళ్లపల్లి రాణిశ్రీనివాస్, జడ్పీటీసీ బాల్నె మాణిక్యం, మండల కో ఆప్షన్ సభ్యుడు యమ్మీ ఆయూబ్, సర్పంచ్ పానుగోతు రాంలాల్, బాబునాయక్, గుగులోతు వెంకన్న, అచ్యుత్‌రావు, కుడితి మహేందర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, వల్లూరి కృష్ణారెడ్డి, యాదగిరిరెడ్డి, ఎంపీటీసీలు విజయలక్ష్మి, కేలోతు వస్రాం, లతీఫ్, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

'కేంద్రం నిధులను దుర్వినియోగం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం'

గూడూరు : కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ అన్నారు. బుధవారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్‌లు, మరుగుదొడ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇతర అభివృద్ధి పనులకు వినియోగిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అవినీతిని ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట సుధాకర్, మేరుగు మల్లయ్య, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

టికెట్ ఉంటేనే స్టేషన్‌లోకి అనుమతి

- మానుకోట రైల్వేస్టేషన్‌లో సీటీవో, అధికారుల హల్..చల్..
- పాదాచారుల అడ్డగింత..హెచ్చరికలు
- ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని పట్టణవాసుల డిమాండ్



ఫ్లాట్‌ఫాం టికెట్ తీసుకోవాలని రెండో నెంబర్ ప్లాట్‌ఫాంపై పాదాచారులకు సూచిస్తున్న సీటీవో

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో బుధవారం రైల్వే కమర్షియల్ అధికారులు హల్..చల్ చేశారు. టికెట్ లేని పాదాచారులను అడ్డుకున్నారు. ప్లాట్‌ఫాం టికెట్ ఉంటేనే స్టేషన్‌లోకి అనుమతని ఖరాఖండీగా చెప్పారు. దీంతో ప్లాట్‌ఫాం టికెట్‌లేని పాదాచారులకు, టికెట్ కలెక్టర్లకు మధ్య వాగ్వాదం జరగడంతో కొద్దిసేపు రైల్వే స్టేషన్‌లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ కమర్షియల్ అధికారులు గంటకు పైగా రెండో నెంబర్ ఫ్లాట్‌ఫాంపై తనిఖీలు చేపట్టారు. కొత్తబజారు నుంచి పాత బజారు, పాతబజారు నుంచి కొత్తబజారుకు వెళ్లే పాదాచారులను అడ్డుకుని ప్లాట్‌ఫాం టికెట్‌లు చూపాలని అడిగారు. రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాం టికెట్ ఉంటేనే లోపలికి రావాలని పాదాచారులకు రైల్వే కమర్షియల్ విభాగం అధికారులు సూచించారు.

ఉదయం కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో రైల్వే కమర్షియల్ టికెట్ ఇన్‌స్పెక్టర్, సీనియర్ డివిజనల్ మేనేజర్ జిల్లా కేంద్రానికి 12 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు టికెట్ కలెక్టర్లు మూకుమ్మడిగా పాదాచారులను తనిఖీ చేశారు. దీంతో పాదాచారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

జిల్లా కేంద్రంలోని పట్టణాన్ని రైల్వే లైను రెండు భాగాలుగా చీల్చుకుంటూ వెళ్లింది. దీంతో రైల్వే పుట్‌ఓవర్ బ్రిడ్జిపై నుంచి ఇటు అమనగల్, శనిగపురం, కురవి, బేతోలు, రజాలిపేట, మాధాపురం, అయ్యగారిపల్లి, అటు జమాండ్లపల్లి, కంబాలపల్లి, ఈదులపూసపల్లి, అనంతారం గ్రామస్థులు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది.

కలగానే పుట్ ఓవర్‌బ్రిడ్జి...

పుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మించాలని ఎప్పటినుంచో పాదాచారులు అటు రైల్వే అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. అయినప్పటికీ ప్రజాప్రతినిధుల నుంచి అండదండలు అందడం లేదని పాదాచారులు వాపోతున్నారు. లక్షలాది రూపాయల ఆదాయంతో విలసిల్లుతూ జిల్లా కేంద్రంగా ఆవిర్భవించాక పట్టణ కేంద్రానికి ప్రయాణికుల తాకిడి పెరుగుతూ వస్తోంది. పోలీస్‌స్టేషన్, ఎస్పీ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాలంటే రైల్వేస్టేషన్‌నే ఆశ్రయించాల్సి వస్తోంది. పలుమార్లు పుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతిపత్రాలు అందుతున్నా స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి స్పందన లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి మానుకోటలో పుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం తప్పనిసరైంది.

పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి



దాచెపల్లి సుధాకర్, పట్టణ వాసి

జిల్లా కేంద్రంలో రైల్వేస్టేషన్‌పై పుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. జిల్లా కేంద్రంగా ఆవిర్భవించాక 16 మండలాల నుంచి వివిధ జిల్లా కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే ప్రయాణికుల తాకిడి పెరుగుతోంది. బస్‌స్టేషన్‌లో దిగిన వారు పాతబజారు నుంచి కొత్త బజారుకు రావాలంటే రైల్వే స్టేషన్‌లో ఉన్న పుట్‌ఓవర్ బ్రిడ్జిని ఆశ్రయించాల్సి వస్తోంది.

పుట్ ఓవర్‌బ్రిడ్జితోనే పాదచారులకు సౌకర్యం..



శ్రీరంగం నవీన్, వ్యాపారి

మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌కు కొత్తబజారు నుంచి పాతబజారుకు పుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మిస్తేనే కాలినడకన వెళ్లే వారికి సౌకర్యవంతంగా ఉంటుంది. కొత్తబజారు నుంచి బస్‌స్టేషన్‌కు వెళ్లాలన్నా, పాతబజారు నుంచి కూరగాయల మార్కెట్‌కు రావాలన్న రైల్వేస్టేషన్‌లో ఉన్న పుట్ ఓవర్ బ్రిడ్జిపై నుంచే వెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలో పాదాచారులు టికెట్ కలెక్టర్ల తనిఖీలతో ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉంది.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్

నెల్లికుదురు: కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులు, పెట్టెలు, దుప్పట్లను తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో హరిప్రసాద్, ఎంఈవో గుగులోతు రాము బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

పెసర పంటను పరిశీలించిన ఏఈవో...

నెల్లికుదురు: మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో నష్టపోయిన పెసర పంటను ఏఈవో ముజాయిద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విత్తనోత్పత్తిలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 4 కింటాళ్లు ఎంజీజీ 295 రకం పెసర విత్తనాలు సరఫరా చేసి సాగు చేయించామని అవి వర్షానికి తడవంతో వంద శాతం పంట నష్టపోయారని పేర్కొన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాయిలీ ఉప్పలయ్య, గుండ వేణు, రాయిలీ మల్లయ్య, దాసరి ఉప్పలయ్య, బొల్లం వెంకటేశ్వర్లు, శాల్వ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి ఓర్వలేకే తప్పుడు ప్రచారం'

కేసముద్రం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలను అమ్ముకున్నారని కొంతమంది గిట్టనివారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు రాజబోయిన వెంకన్న, డైరెక్టర్లు అల్లి బీరయ్య, ఎ.కట్టయ్య, ఎ.వెంకన్న ఖండించారు. గ్రామంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన పథకంలోని గొర్రెలను ఎవరూ అమ్ముకోలేదని, గ్రామ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

మోడల్ స్కూల్లో ఫ్రెషర్స్‌డే

కేసముద్రం : మండలంలోని కల్వల మోడల్ స్కూల్లో బుధవారం జూనియర్ ఇంటర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మూరగుండ్ల అనంతరాములు, ప్రిన్సిపాల్ ఎమ్డీ.మస్లీయొద్దిన్, గండి శ్రీనివాస్, పి.శ్రీను, శాంతికిరణ్ పాల్గొన్నారు.

అనంతారంలో స్మృతివనం ఏర్పాటుకు స్థల పరిశీలన



స్మృతివనం బోర్డును ఏర్పాటు చేస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం అనంతారం గ్రామ శివారు మోడల్ స్కూల్ సమీపంలో స్మృతివనం ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతారం శివారులో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 163లో 8 ఎకరాల స్థలాన్ని స్మృతివనానికి కేటాయించి హద్దురాళ్లు ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశాల మేరకు బుధవారం స్థల పరిశీలన చేసినట్లు చెప్పారు. ఆయన వెంట ఐబీ ఈఈ రాంప్రసాద్, వీఆర్వో మల్లయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో మహిళకు ఆర్థిక సాయం

కేసముద్రం : మండలంలోని ఉప్పరపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పందుల యాకయ్య భార్య ఉపేంద్రకు ఐకేపీ మదర్‌థెరిస్సా గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో రూ.15వేల ఆర్థిక సాయాన్ని ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఎస్సై స్వయంగా మరో రూ.2వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ మంగమ్మ, ఐకేపీ ఏపీఎం రాజీర్, ఏర్పుల యాకయ్య, పబ్బతి నారాయణమ్మ, వచ్చాల సాంబయ్య పాల్గొన్నారు.

విలేజిలో రోడ్డుపై నాట్లు వేసి నిరసన



బురదరోడ్డుపై నాట్లు వేస్తున్న మహిళలు

కేసముద్రం : విలేజి కేసముద్రం జడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న 8వ వార్డు వీధిలో రోడ్డు బురదమయం కావడంతో బుధవారం ఉపసర్పంచ్ మేకల వీరన్న ఆధ్వర్యంలో ఆ వీధి ప్రజలు రోడ్డుపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా వీధిలో మట్టి చేరి వర్షానికి బురదమయంగా మారి కనీసం నడిచేందుకు సైతం వీలులేకుండా పోయిందని ఆరోపించారు. ఈ విషయంలో పాలకుల తీరును నిరసిస్తూ నాట్లు వేశామన్నారు. ఇప్పటికైనా రోడ్డుపై బురద లేకుండా మరమ్మతులు చేయించాలని వారు కోరారు.

కేజీబీవీ ధర్నా కరపత్రాల ఆవిష్కరణ

కేసముద్రం : కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయుల, ఉద్యోగుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నా కరపత్రాలను మహమూద్‌పట్నం కేజీబీవీ ఎదుట బుధవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 10వ పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని, రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.రమేష్‌కుమార్, ఎం.రాందాస్, ఎన్.దుర్గాలక్ష్మి, టి.రజిత, ఆర్.లావణ్య, బి.స్నేహ, ఎస్‌కె.రహిమా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి

జిల్లా జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ



న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో ప్రసంగిస్తున్న మానుకోట జేఏసీ చైర్మన్ సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్: నాలుగున్నర కోట్ల ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియంతృత్వ పాలన సాగుతోందని దానికి చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని జేఏసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ అన్నారు. దళితులపై దాడులు, హైదరాబాద్‌లో ధర్నా చౌక్ ఎత్తివేతను నిరసిస్తూ జేఏసీ, ధర్నాచౌక్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మూడు రోజులు జరిగిన సభ, ఆందోళనలో స్థానిక జేఏసీ, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.చివరి రోజు జరిగిన ధర్నాలో జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ మాట్లాడారు. ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్షాల గొంతు నొక్కారని మండి పడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అక్కడ ఆందోళనలు చేసిన అప్పటి ఉద్యమనాయకుడు, ప్రస్తుత సీఎం కేసీఆర్ దాన్ని ఎత్తివేయడమంటే ప్రజల గొంతును కొక్కడమేనన్నారు. సామాజిక తెలంగాణ, సమగ్రాభివృద్ధి, స్వేచ్ఛ తెలంగాణ కోసం ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ మాలమహానాడు వ్యవస్థాపకుడు అద్దం దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి సుధాకర్, జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రం నిధులను దుర్వినియోగం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం'

గూడూరు : కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ అన్నారు. బుధవారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్‌లు, మరుగుదొడ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇతర అభివృద్ధి పనులకు వినియోగిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అవినీతిని ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట సుధాకర్, మేరుగు మల్లయ్య, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

టికెట్ ఉంటేనే స్టేషన్‌లోకి అనుమతి

- మానుకోట రైల్వేస్టేషన్‌లో సీటీవో, అధికారుల హల్..చల్..
- పాదాచారుల అడ్డగింత..హెచ్చరికలు
- పుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని పట్టణవాసుల డిమాండ్

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో బుధవారం రైల్వే కమర్షియల్ అధికారులు హల్..చల్ చేశారు. టికెట్ లేని పాదాచారులను అడ్డుకున్నారు. ప్లాట్‌ఫాం టికెట్ ఉంటేనే స్టేషన్‌లోకి అనుమతని ఖరాఖండీగా చెప్పారు. దీంతో ప్లాట్‌ఫాం టికెట్‌లేని పాదాచారులకు, టికెట్ కలెక్టర్లకు మధ్య వాగ్వాదం జరగడంతో కొద్దిసేపు రైల్వే స్టేషన్‌లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ కమర్షియల్ అధికారులు గంటకు పైగా రెండో నెంబర్ ఫ్లాట్‌ఫాంపై తనిఖీలు చేపట్టారు. కొత్తబజారు నుంచి పాత బజారు, పాతబజారు నుంచి కొత్తబజారుకు వెళ్లే పాదాచారులను అడ్డుకుని ప్లాట్‌ఫాం టికెట్‌లు చూపాలని అడిగారు. రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాం టికెట్ ఉంటేనే లోపలికి రావాలని పాదాచారులకు రైల్వే కమర్షియల్ విభాగం అధికారులు సూచించారు.

ఉదయం కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో రైల్వే కమర్షియల్ టికెట్ ఇన్‌స్పెక్టర్, సీనియర్ డివిజనల్ మేనేజర్ జిల్లా కేంద్రానికి 12 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు టికెట్ కలెక్టర్లు మూకుమ్మడిగా పాదాచారులను తనిఖీ చేశారు. దీంతో పాదాచారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

జిల్లా కేంద్రంలోని పట్టణాన్ని రైల్వే లైను రెండు భాగాలుగా చీల్చుకుంటూ వెళ్లింది. దీంతో రైల్వే పుట్‌ఓవర్ బ్రిడ్జిపై నుంచి ఇటు అమనగల్, శనిగపురం, కురవి, బేతోలు, రజాలిపేట, మాధాపురం, అయ్యగారిపల్లి, అటు జమాండ్లపల్లి, కంబాలపల్లి, ఈదులపూసపల్లి, అనంతారం గ్రామస్థులు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది.



ఫ్లాట్‌ఫాం టికెట్ తీసుకోవాలని రెండో నెంబర్ ప్లాట్‌ఫాంపై పాదాచారులకు సూచిస్తున్న సీటీవో

కలగానే పుట్ ఓవర్‌బ్రిడ్జి...

పుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మించాలని ఎప్పటినుంచో పాదాచారులు అటు రైల్వే అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. అయినప్పటికీ ప్రజాప్రతినిధుల నుంచి అండదండలు అందడం లేదని పాదాచారులు వాపోతున్నారు. లక్షలాది రూపాయల ఆదాయంతో విలసిల్లుతూ జిల్లా కేంద్రంగా ఆవిర్భవించాక పట్టణ కేంద్రానికి ప్రయాణికుల తాకిడి పెరుగుతూ వస్తోంది. పోలీస్‌స్టేషన్, ఎస్పీ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాలంటే రైల్వేస్టేషన్‌నే ఆశ్రయించాల్సి వస్తోంది. పలుమార్లు పుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతిపత్రాలు అందుతున్నా స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి స్పందన లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి మానుకోటలో పుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం తప్పనిసరైంది.

పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి



దాచెపల్లి సుధాకర్, పట్టణ వాసి

జిల్లా కేంద్రంలో రైల్వేస్టేషన్‌పై పుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. జిల్లా కేంద్రంగా ఆవిర్భవించాక 16 మండలాల నుంచి వివిధ జిల్లా కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే ప్రయాణికుల తాకిడి పెరుగుతోంది. బస్‌స్టేషన్‌లో దిగిన వారు పాతబజారు నుంచి కొత్త బజారుకు రావాలంటే రైల్వే స్టేషన్‌లో ఉన్న పుట్‌ఓవర్ బ్రిడ్జిని ఆశ్రయించాల్సి వస్తోంది.

పుట్ ఓవర్‌బ్రిడ్జితోనే పాదచారులకు సౌకర్యం..



శ్రీరంగం నవీన్, వ్యాపారి

మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌కు కొత్తబజారు నుంచి పాతబజారుకు పుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మిస్తేనే కాలినడకన వెళ్లే వారికి సౌకర్యవంతంగా ఉంటుంది. కొత్తబజారు నుంచి బస్‌స్టేషన్‌కు వెళ్లాలన్నా, పాతబజారు నుంచి కూరగాయల మార్కెట్‌కు రావాలన్న రైల్వేస్టేషన్‌లో ఉన్న పుట్ ఓవర్ బ్రిడ్జిపై నుంచే వెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలో పాదాచారులు టికెట్ కలెక్టర్ల తనిఖీలతో ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉంది.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్

నెల్లికుదురు: కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులు, పెట్టెలు, దుప్పట్లను తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో హరిప్రసాద్, ఎంఈవో గుగులోతు రాము బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

పెసర పంటను పరిశీలించిన ఏఈవో...

నెల్లికుదురు: మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో నష్టపోయిన పెసర పంటను ఏఈవో ముజాయిద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విత్తనోత్పత్తిలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 4 కింటాళ్లు ఎంజీజీ 295 రకం పెసర విత్తనాలు సరఫరా చేసి సాగు చేయించామని అవి వర్షానికి తడవంతో వంద శాతం పంట నష్టపోయారని పేర్కొన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాయిలీ ఉప్పలయ్య, గుండ వేణు, రాయిలీ మల్లయ్య, దాసరి ఉప్పలయ్య, బొల్లం వెంకటేశ్వర్లు, శాల్వ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి ఓర్వలేకే తప్పుడు ప్రచారం'

కేసముద్రం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలను అమ్ముకున్నారని కొంతమంది గిట్టనివారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు రాజబోయిన వెంకన్న, డైరెక్టర్లు అల్లి బీరయ్య, ఎ.కట్టయ్య, ఎ.వెంకన్న ఖండించారు. గ్రామంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన పథకంలోని గొర్రెలను ఎవరూ అమ్ముకోలేదని, గ్రామ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

మోడల్ స్కూల్లో ఫ్రెషర్స్‌డే

కేసముద్రం : మండలంలోని కల్వల మోడల్ స్కూల్లో బుధవారం జూనియర్ ఇంటర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మూరగుండ్ల అనంతరాములు, ప్రిన్సిపాల్ ఎమ్డీ.మస్లీయొద్దిన్, గండి శ్రీనివాస్, పి.శ్రీను, శాంతికిరణ్ పాల్గొన్నారు.

అనంతారంలో స్మృతివనం ఏర్పాటుకు స్థల పరిశీలన

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం అనంతారం గ్రామ శివారు మోడల్ స్కూల్ సమీపంలో స్మృతివనం ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతారం శివారులో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 163లో 8 ఎకరాల స్థలాన్ని స్మృతివనానికి కేటాయించి హద్దురాళ్లు ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశాల మేరకు బుధవారం స్థల పరిశీలన చేసినట్లు చెప్పారు. ఆయన వెంట ఐబీ ఈఈ రాంప్రసాద్, వీఆర్వో మల్లయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



స్మృతివనం బోర్డును ఏర్పాటు చేస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు

నర్సింహులపేట: మిషన్ కాకతీయ పనుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతుందని క్వాలిటీ కంట్రోల్ డీఈ శంకరయ్య అన్నారు. మండలంలోని కొమ్ములవంచ కొత్త చెరువు, బొజ్జన్నపేట పాకాల చెరువు పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమ్ములవంచ కొత్త చెరువుకు రూ.36 లక్షలు, బొజ్జన్నపేట పాకాల చెరువు మరమ్మతుకు రూ.58 లక్షల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఈ సుష్మా, ఈరిగేషన్ జేఈఈ రాజ్‌కుమార్, బియ్యాల సోమేశ్వర్‌రావు, పల్లేల్ల సత్యనారాయణరావు, రవీందర్, వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న అధికారులు

రోడ్లపై పంట నూర్పిళ్లు వద్దు

చిన్నగూడూరు: రోడ్లపై పంట నూర్పిళ్ల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ఎస్ఐ అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహబుబాబాద్-ఎల్లంపేటరహదారుల మధ్య పెసర పంట నూర్పిళ్లను పరిశీలించారు. రైతులు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. లేనియెడలచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెసర పంటకోత ప్రయోగం

నర్సింహులపేట: మండలంలోని కొమ్ములవంచ శివారు మధు తండాలో పెసర పంట కోత ప్రయోగం నిర్వహించారు. బుధవారం జాటోతు శ్రీనివాస్‌రావు, గుగులోతు జోగ్యా పెసరపంట కోత ప్రయోగం నిర్వహించారు. ఏఈవో రామకృష్ణ పర్యవేక్షణలో ఎకరానికి పావుగుండలో కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 1.510 గ్రాములు వచ్చిందన్నారు. ఈ ప్రకారం ఎకరానికి 2 నుంచి 3 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో పెద్దనాగారం ఏఈవో కరిష్మా, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి

జిల్లా జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ



న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో ప్రసంగిస్తున్న మానుకోట జేఏసీ చైర్మన్ సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్: నాలుగున్నర కోట్ల ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియంతృత్వ పాలన సాగుతోందని దానికి చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని జేఏసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ అన్నారు. దళితులపై దాడులు, హైదరాబాద్‌లో ధర్నా చౌక్ ఎత్తివేతను నిరసిస్తూ జేఏసీ, ధర్నాచౌక్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మూడు రోజులు జరిగిన సభ, ఆందోళనలో స్థానిక జేఏసీ, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.చివరి రోజు జరిగిన ధర్నాలో జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ మాట్లాడారు. ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్షాల గొంతు నొక్కారని మండి పడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అక్కడ ఆందోళనలు చేసిన అప్పటి ఉద్యమనాయకుడు, ప్రస్తుత సీఎం కేసీఆర్ దాన్ని ఎత్తివేయడమంటే ప్రజల గొంతును కొక్కడమేనన్నారు. సామాజిక తెలంగాణ, సమగ్రాభివృద్ధి, స్వేచ్ఛ తెలంగాణ కోసం ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ మాలమహానాడు వ్యవస్థాపకుడు అద్దం దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి సుధాకర్, జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ కుంటను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ డీఈ

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం అనంతారం గ్రామ శివారు శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలోని మైసమ్మకుంట చెరువు పూడికతీత పనులను క్వాలిటీ కంట్రోల్ డీఈ శంకరయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ కాకతీయ పూడికతీత పనులకు రూ. 3.4 కోట్ల నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఇప్పటి వరకు చెరువు పనులు 50శాతం పూర్తయ్యాయన్నారు. త్వరితగతిన పూడికతీత పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆయనవెంట క్వాలిటీ కంట్రోల్ ఏఈ ఝాన్సీరాణి, ఐబీ డీఈ లక్ష్మణ్‌రావు, ఏఈ రాందాస్, సుధగాని మురళి, పి.శ్రీధర్‌రావు, చెవిటి ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లండి

ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు జీపీ సిబ్బంది వినతి



మహబూబాబాద్‌లో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్ : తెలంగాణ వ్యాప్తంగా మునిసిపాలిటీ, గ్రామపంచాయతీల్లో తాత్కాలిక సిబ్బంది సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలంగాణ మునిసిపల్, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు సింగు రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో గ్రామ పంచాయతీల్లో తాత్కాలికంగా పని చేస్తున్న ఉద్యోగుల ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. అనేక మార్లు పాలకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. స్వరాష్ట్రంలోనైనా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని తాత్కలిక సిబ్బంది ఆశపడుతున్నారని, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సిబ్బందిని రెగ్యూలరైజ్ చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎం.మోహనచారి, సత్యహరి, దర్శణం రాము పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య వరం సీఎంఆర్‌ఎఫ్..

పేదలకు ఆరోగ్య ప్రధాయినిగా సీఎం రిలీఫ్ ఫండ్(సీఎంఆర్‌ఎఫ్) నిలుస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం జిల్లాలోని 12 మందికి రూ.2.70లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు సీఎంఆర్‌ఎఫ్ దోహదపడుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కలిగేలా పథకాలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ అర్బన్ అధ్యక్షకార్యదర్శులు మార్నేని వెంకన్న, భూక్య ప్రవీణ్, డోలి లింగుబాబు, ఇక్బాల్, అజయ్, శ్రీనివాస్, ఆదిల్‌పాషా, చిట్యాల జనార్ధన్, అజీమ్, చాంప్లనాయక్ పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమ్మె విజయవంతం

మహబూబాబాద్ టౌన్ : తపాల శాఖపై కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బుధవారం దేశవ్యాప్తంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్‌ఎఫ్‌పీఈ) ఆధ్వర్యంలో పోస్టల్ ఉద్యోగులు చేపట్టిన ఒక్కరోజు సమ్మె విజయవంతమైంది. నూతన పెన్షన్ విధానం రద్దు, ఖాళీగా ఉన్న ఉద్యోగుల భర్తీ, తపాల శాఖ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌పీఈ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు గోపినాధ్ సంఘం నాయకులు రామచందర్, సుధాకర్, శ్రీహర్ష, సైదా, మధు కిరణ్, అనిల్, మాధవశంకర్, సాయికృష్ణ, ప్రభాకర్, సతీష్, బాలాజీ, శ్రీనివాసరావు, రామయ్య, రవి, మల్లయ్య పాల్గొన్నారు.

25 నుంచి మార్కెట్‌కు సెలవులు

మహబూబాబాద్ అగ్రికల్చర్ : ఈ నెల 25 నుంచి 27 వరకు మానుకోట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు దినాలుగా ప్రకటించినట్లు చైర్‌పర్సన్ మల్లెపాక పూజితమధు తెలిపారు. మార్కెట్‌లో బుధవారం ఆమె మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ సందర్భంగా 25న, వ్యాపారస్తుల కోరిక మేరకు 26న, వారాంతరపు సెలవు 27న ఉన్నందున మార్కెట్‌కు వరుసగా మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు.

'గిరిజన యూనివర్సిటీని ములుగుకు తరలించొద్దు'

కేసముద్రం : మహబూబాబాద్‌కు మంజూరైన గిరిజన యూనివర్సిటీని ములుగుకు తరలించకుండా జిల్లాలోనే ఏర్పాటు చేయాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ శోభన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేసముద్రం తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు.

'కేవీపీఎస్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి'

మహబూబాబాద్ టౌన్ : హైదరాబాద్‌లో ఈనెల 27,28 తేదీల్లో నిర్వహించతలపెట్టిన కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ (కేవీపీఎస్) జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సంఘం పతాకాన్ని ఆవిష్కరించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కులాల మధ్యవైశమ్యాలను పెంచే విధంగా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. దేశ్యాప్తంగా దళితులు, అంటరానితనం, కులవివక్షతకు గరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త ఉద్యమాలకు హైదరాబాద్ వేదిక కానుందన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డెల రాంమూర్తి, ఉపేందర్, మచ్చ వెంకన్న, వెంకటనారాయణ, సాగర్, ఐలేష్, ముత్తయ్య, వెంకటేష్, భీమా పాల్గొన్నారు.

'ప్రతీ పాఠశాలను నందనవనంగా తీర్చిదిద్దుదాం'

మహబూబాబాద్ రూరల్ : ప్రతీ పాఠశాలలో మొక్కలు నాటి నందనవనాలుగా తీర్చిదిద్దాలని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుడు దైద వెంకన్న కోరారు. మహబూబాబాద్ మండలం శనిగపురం ప్రభుత్వ పాఠశాలలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.కనకయ్య, ఉపాధ్యాయులు రంజాన్‌అలీ, పుష్పాబాయి, రమాదేవి, నాగరాజు, ప్రతాప్, భరత్‌కుమార్, అనిత, శ్రీనివాస్, మంజుభార్గవి పాల్గొన్నారు.

26న టీఏఎస్, జేవీవీ ఆధ్వర్యంలో సైన్స్ సదస్సు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, జనవిజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ జూనియర్ కళాశాలలో సైన్స్‌సదస్సు నిర్వహిస్తున్నట్లు జేవీవీ జిల్లా ప్రధానకార్యదర్శి లింగంపల్లి దయానంద్ బుధవారం తెలిపారు.

'జబ్బులు రాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జబ్బులు రాకముందే ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వికాస్ జూనియర్ కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు మూల మురళీధర్‌రెడ్డి, సభ్యులు రామకృష్ణారావు, కాడారి నాగేందర్, శ్రీపాల్, అధ్యాపకులు జనార్ధన్, సారంగపాణి, నరేష్, సునీత, ప్రసాద్, సహదేవ్ పాల్గొన్నారు.

నేడు ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం జడ్పీహైస్కూల్‌లో ఈనెల 24న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో నర్సింహారావు తెలిపారు. అండర్ 14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ నిర్వహిస్తారని తెలిపారు.

ఉపాధిహామీ పనులపై డీఆర్‌డీవో పీడీ సమీక్ష

మహబూబాబాద్ రూరల్ : ఉపాధిహామీ పనులపై డీఆర్‌డీవో పీడీ వైవి.గణేష్ బుధవారం సమీక్షించారు. డీఆర్‌డీవో కార్యాలయంలో జిల్లాలోని 16 మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్‌ల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. జిల్లాలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హరితహార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్‌ల జిల్లా అధ్యక్షుడు గాంధీ, వివిధ మండలాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

సెప్టెంబర్ 1న విద్రోహ దినంగా పాటించాలి

ఐక్య ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్ష, కార్యదర్శులు మైస శ్రీనివాస్, మనోహర్‌రాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఐక్య ఉపాధ్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1ని ఉపాధ్యాయుల పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు పెనుభూతంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు అవిశ్రాతంగా పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1ని ఉపాధ్యాయుల విద్రోహ దినంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్ నాయకులు గోవర్ధన్, మల్లారెడ్డి, యాకూబ్, బాలు, ఉపేందర్‌రెడ్డి, కవిత, జాన్‌నాయక్, భాస్కర్, మహేష్, సంజీవ, రమేష్, శ్రీశైలం, సుమన్, విద్యాసాగర్, ఉప్పలయ్య, లక్ష్మీనారాయణ, యాదగిరి, నాగముని, విష్ణువర్ధన్, సదయ్య, మధుసూదన్‌రావు, ప్రవీన్ పాల్గొన్నారు.

జిల్లా పోలీసుల పనితీరు భేష్

● ఒకే కుటుంబంలా మెదలాలి ● ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి



మహబూబాబాద్ క్రైం: జిల్లా పోలీసులంతా ఒక కుటుంబ సభ్యుల్లా మెదలాలని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఏఆర్ సిబ్బంది దర్బారును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని పోలీస్ అధికారుల పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. మంగళవారం హెల్మెట్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలీ, సదస్సును విజయవంతం చేసినందుకు పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పోలీసులపై ఎలాంటి ఫిర్యాదులు లేకపోవడం సంతోషకరమన్నారు. ఇకపై కూడ పోలీసులు ఇదే విధంగా నడుచుకోవాలని సూచించారు.

నూతనంగా ఆవిర్భవించిన మానుకోట జిల్లాలో పోలీసులంతా విజయవంతంగా పనిచేస్తున్నారని కోనియాడారు. పోలీస్ కార్యాలయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొచ్చి సదరు సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీసుల ఔన్నత్యాన్ని చాటేందుకు ప్రతీ ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని కోరారు. ప్రజలతో స్నేహపూరితమైన వాతావరణం నెలకొల్పాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

మానుకోట మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దార్ల శివరాజ్

మహబూబాబాద్ అగ్రికల్చర్ : మహబూబాబాద్‌లో గిరిజన యూనివర్శిటీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి మానుకోట ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దార్ల శివరాజ్ పిలుపునిచ్చారు. మానుకోటలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ అనుబంధ బహుజన వాలంటరీ ఫోర్స్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ.. గిరిజన యూనివర్శిటీ, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం మాటమార్చుతుందని విమర్శించారు. జిల్లాలో గిరిజనులు అత్యధిక శాతం ఉన్నప్పటికి ప్రభుత్వం ఈ హామీలను విస్మరించిందని ఆరోపించారు. వీటి సాధనకు జిల్లా ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో బీవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు సుమన్, నవీన్, సువర్ణకుమార్, సురేష్, వీరన్న, కిరణ్ పాల్గొన్నారు.

'గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి'



మహబూబాబాద్‌లో మాట్లాడుతున్న శాంతకుమార్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లాలో గిరిజన యూనివర్సిటీని, కురవి మండలంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి సమాఖ్య(ఎస్‌ఎఫ్‌ఐ)జిల్లా కార్యదర్శి ఎం.శాంతకుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు అత్యధికంగా ఉన్న మానుకోటలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని గత సంవత్సరం నుంచి పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవటం విచారకరమన్నారు. గిరిజన యూనివర్సిటీని మానుకోటలో ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హమీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో మహేందర్, మధు, రమేష్, రాకేష్, అశోక్, స్వామి పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో....

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)మానుకోట శాఖ ఆధ్వర్యంలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కో-కన్వీనర్ అల్లెపు రజనీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గిరిజన విశ్వవిద్యాలయం మానుకోటలో ఏర్పాటు చేయాలన్నారు. మానుకోట ఎంపీ సీతారాంనాయక్ రాజకీయ లబ్ధికోసమే తన సొంత ప్రాంతమైన ములుగులో యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా యూనివర్సిటీని ములుగులో ఏర్పాటు చేసే ఆలోచనను విరమించుకోవాలన్నారు. లేని యెడల సంఘం ఆధ్వర్యంలో ఎంపీ సీతారాంనాయక్‌ను మానుకోటలో అడుగుపెట్ట నివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్, సతీష్, నరేష్, ప్రశాంత్, చక్రీ, శిష, కావ్య, సరిత, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

తొర్రూరు: గ్రామస్థాయి నుంచి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి హరితహారం లక్ష్యాన్ని విజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ గౌస్ హైదర్ కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిర్ధేశించుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మొక్కలను నాటడంతో పాటు సంరక్షించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రంగాచారి, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఏవో బానోతువెంకన్న, ఐసీడీఎస్ సీడీపీవో శైలజా, ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, ఈజీఎస్ ఈసీ నరేష్, వివిధ శాఖల అధికారులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

దళితులకు అండగా కేవీపీఎస్



తొర్రూరులో కేవీపీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

సంఘం జిల్లా అధ్యక్షుడు ఐనాల పరుశురాములు

మరిపెడ: దళితులకు అండగా కేవీపీఎస్ ఉంటుందని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ఐనాల పరుశురాములు అన్నారు. బుధవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో దళితులు, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం 20 ఏళ్లుగా సంఘం కృషి చేస్తుందన్నారు. దళితులు, బీసీ కులాలపై జరుగుతున్న సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. పున్నయ్య కమిషన్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సాధన చట్టాన్ని సాధించిందన్నారు. రాజ్యాంగం-సామాజిక న్యాయంపై గురువారం మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలులో జరిగే సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాణాల ఎల్లయ్య, విజయ్, రాజన్న, బంక సుధాకర్, చింత వెంకన్న, ముత్తయ్య, రమేష్, గోఫి, రాము, కిరణ్ పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

తొర్రూరు: ఈనెల 27, 28న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కేవీపీఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య కోరారు. బుధవారం సంఘం పతకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత శోషన్ ముక్తీ మంచ్ సభలను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, చంద్రయ్య, రవి, సురేందర్, వెంకన్న, మహేందర్, కాశయ్య,యాకయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాజారత్నం

తొర్రూరు: వినాయక చవితితో పాటు బక్రీద్ వేడుకలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తొర్రూరు డీఎస్పీ జి.రాజారత్నం కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని రామఉపేందర్ గార్డెన్స్‌లో డివిజన్ పరిధిలోని వినాయక ఉత్సవ మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునేవారు పోలీసుల నుంచి అనుమతి పొందాలన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ అధికారులతో అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు. బక్రీద్ వేడుకలను సైతం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. డీజేలను వినియోగించవద్దన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చట్టరిత్య చర్యలు తప్పవన్నారు. సమావేశంలో సీఐ వి.చేరాలు, ఎస్సై డి.రమణమూర్తి, పవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, సర్పంచ్ రాజేష్ నాయక్, ఎంపీపీ కర్నె సోమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, నర్సింహులపేట జడ్పీటీసీ ధర్మారపు వేణు, కృపాకర్‌రాజు పాల్గొన్నారు.

పథకాల అమలులో ప్రభుత్వాలు విఫలం

దంతాలపల్లి: సంక్షేమ పథకాలు అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారన్నారు. రుణ మాఫీ పేరిటా రైతులను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ముంజంపల్లి వీరన్న, యాదగిరి, లింగయ్య, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య చర్యలను కొనసాగించాలి

తొర్రూరు: గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పారిశుధ్య చర్యలను చేపట్టాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ముంజంపల్లి వీరన్న, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల సొంత భవనం నిర్మించాలి

మరిపెడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నందిపాటి కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడలో ఆయన మాట్లాడుతూ 2008 సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వరంగల్ మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి గడిలో ఏర్పాటు చేశారన్నారు. గడి శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడి విద్యార్థులపై పడుతున్నాయన్నారు. కరెంట్ సౌకర్యం లేదన్నారు. పెద్దబోయిన వీరబాబు, కిరణ్, భాస్కర్, సుమన్ పాల్గొన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన రైతులు

మరిపెడ: ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో వరంగల్ రూరల్ జిల్లా గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామాన్ని మండలంలోని యువరైతులు బుధవారం సందర్శించారు. కార్యక్రమంలోప్రోగ్రాం ఆఫీసర్ మేకల కృష్ణయ్య, పరుశురాములు, జామ్లా, వీరబాబు, భావ్‌సింగ్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వాలి

చిన్నగూడూరు: జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యసంస్థల్లో వందశాతం ఫీజుల్లో రాయితీ ఇవ్వాలని ప్రెస్‌క్లబ్ నాయకులు మీర్జా మోసిన్ బేగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీను, కృష్ణ, శ్రీపాల్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చిన్నగూడూరు: మండల కేంద్రానికి చెందిన బోయిన జయలక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురైంది. చికిత్స ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైనా రూ.12వేల చెక్కును బుధవారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ మండలకేంద్రంలో బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో షేక్ ఆయూబ్‌పాషా పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయాలి

దంతాలపల్లి: మాజీ ప్రజాప్రతినిధుల డిమాండ్ల సాధన కోసం ఈనెల19న వరంగల్, 21నకరీంనగర్‌లో నిర్వహించే ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు బండ భిక్షంరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న హెచ్ఎం వెంకటేశ్వర్లు

తొర్రూరు: మండలంలోని కంఠాయపాలెం జడ్పీఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం తుమ్మ వెంకటేశ్వర్లు, ఎస్‌జీఎఫ్ఐ జోన్ కార్యదర్శి పల్లె నర్సయ్య మాట్లాడుతూ 14, 17 ఏళ్లలోపు బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కార్యదర్శి గండి సతీష్, శ్యాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, గీతా, మంజుల, నరేష్, ఉమ, రవీందర్, శ్రీనివాస్, ఉమా, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూమోడల్ బైక్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ

తొర్రూరు: పట్టణ కేంద్రంలో బజాజ్ సీటి 100 నూతన మోడల్‌బైక్‌ను బుధవారం తొర్రూరు ఎంపీపీ కర్నె సోమయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో ఆధునిక బైక్‌లను విక్రయించడం అభినందనీయమన్నారు. ప్రజలు నూతన బైక్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కె.కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రమేష్, శ్రీనివాసరావు, కుమార్, నారాయణ, యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బజాజ్ కంపెనీ నుంచి సీటీ 100 టూవీలర్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసినట్లు మండల కేంద్రంలోని నాని బజాజ్ మోటార్స్ యజామాని మచ్చర్ల జగదీష్ తెలిపారు. బుధవారం ఎలక్ట్రిక్ బైక్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో మేనేజర్ వేణు, సూపర్‌వైజర్ కృష్ణ, శ్రీరామ్ మేనేజర్ కిషోర్, ఉపేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

అకౌంట్‌లో డబ్బులు మాయంపై ఫిర్యాదు



పాస్‌పుస్తకం చూపిస్తున్న రాంధన్

దంతాలపల్లి: మండల కేంద్రంలోని ఆంధ్రాబ్యాంకు అకౌంట్‌లో నగదు గల్లంతుపై బుధవారం మేనేజర్‌కు ఖాతాదారుడు గుగులోతు రాంధన్ ఫిర్యాదు చేశాడు. ఈసందర్భంగా రాంధన్ మాట్లాడుతూ ఈనెల 1న ఆంధ్రాబ్యాంకు ఏటీఎంలో రూ.15వేల కోసం వస్తే ఏటీఎం నుంచి డబ్బులు రాలేదని, తర్వాత తనకు మేసేజ్‌లో డ్రా చేసినట్లు వచ్చిందన్నారు. తిరిగి ఈనెల 20న తొర్రూరులోని ఏటీఎంలో డ్రా కోసం వెళితే 2500 రూపాయలు రాలేదన్నారు. డ్రాఅయినట్లు రావడంతో 23న బుధవారం మేనేజర్ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశానన్నారు. మేనేజర్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కొరగా వాసవ్తంగా డ్రా చేయడం జరిగిందని కాని వెంటనే డబ్బులు డ్రా కాకపోవడంతో వెళ్లిపోవడం జరగడంతో వేరేవారు డ్రా అయిన డబ్బులను తీసుకున్నట్లు సీసీ పుటేజీలో నమోదైదన్నారు. ఆవ్యక్తిని గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

దంతాలపల్లి: ప్రతీ ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని తొర్రూరు డీఎస్పీ రాజారత్నం అన్నారు. బుధవారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సీఐ చేరాలు, ఎస్సై. వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ వేణు, సర్పంచ్ ఉపేందర్, వెంకటేశ్వర్‌రెడ్డి, పాశంనారాయణరెడ్డి, హెచ్ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



డీఈవోకు వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

మరిపెడ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డీఈవో నాగేశ్వరరావుకు ఏబీవీపీ నాయకులు బుధవారం ఎంఆర్‌సీ భవనంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ రావుల సుమంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదన్నారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నరేష్, కళ్యాణ్, నవీన్, వంశీ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

దంతాలపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ సంఘాల నాయకుల వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలోఉపేందర్‌రెడ్డి, హసన్‌అలీ, యాకయ్య, శ్రీనివాస్, రాంరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, దర్గయ్య, యాకమల్లు, ఫీరోజ్, అలీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నర్సింహులపేట: మండలంలోని పెద్దనాగారంహైస్కూల్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు కుమారస్వామి ఈనెల 12న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు బుధవారం పీఆర్‌టీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎర్ర పూర్ణచందర్, గోపాల్, జిల్లా అసోసియేటెడ్ అ. ధ్యక్షుడు నాగిరెడ్డి, ఓ వెంకటయ్య, రమేష్, జితేందర్‌రెడ్డి, శేఖర్, సత్యనారాణరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తు చేసుకోవాలి

తొర్రూరు: ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశం కోసం ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తొర్రూరు హైస్కూల్ హెచ్ఎం పి.వేణుమాధవరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9440361919 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.



WANTED FLEX DESIGNER

★ హన్మకొండలో గల ప్రముఖ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులో వర్క్ చేయుటకు Photoshop డిజైనర్ కావలెను. అనుభవం గల వారికి జీతం: 10,000/-లు, సంప్ర: 9177455451, 8522023535

AJW-3806

కావలెను

★ ప్రముఖ సంస్థ (HNK) సుబేదారి నందు పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ కావలెను. వ: 20–30 Years అ: 10th to డిగ్రీ. Cont: 7032860151

AJW-10949

WANTED

★ పాఠశాలలో / ఇంటిలో పని చేయుటకు భార్యాభర్తల జంట కావలెను. వసతి మరియు (02) పిల్లలకు విద్య ఉచితంగ ఇవ్వబడును. జీతం రూ: 5000+5000/-. సంప్ర: 8886061234, 9885552497

AJW-404954

ఉద్యోగావకాశాలు

➜ సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్రII A-49, మధురానగర్, వెంగళరావునగర్, అమీర్‌పేట, హైదరాబాద్. ఫోన్ : 9885122345, 8897544844

AJG-400908

WANTED

★ అనుభవం కల్గిన సేల్స్‌మేన్స్ 3గురు కావలెను. జీ:8100/- వరంగల్ వారికి ప్రాధాన్యత సంప్ర: పద్మావతి ఫర్నిచర్స్, శివనగర్, అండర్‌బ్రిడ్జ్ దగ్గర, వరంగల్.

AJW-10920

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ GMR సెక్యూరిటీ సర్వీసెస్ నందు వరంగల్, హన్మకొండ, కాజీపేటలో ప్రముఖ షాపింగ్ మాల్, హస్పటల్స్, అపార్ట్‌మేంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్ర: 9908442799, 9949007023

AJW-395957

WANTED

✶ SD కాంట్రాక్ట్ నందు B.Tech, Diploma, ITI, All ట్రెడర్స్ డిగ్రీ, & B.A M.BA, సర్వీస్ ఇంజనీర్స్ కావలెను.సెల్: 9505772827

AJM-366972

అర్జంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ హన్మకొండ, ఖాజీపేట్, వరంగల్, ఫాతిమానగర్, దేశాయిపేట్ ఏరియాలలో రెస్టారెంట్స్, షాపింగ్‌మాల్స్, షోరూమ్స్, హాస్పిటల్స్‌లలో పనిచేయుటకు అర్జంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీతం: 7000/- నుండి 9000/- సంప్ర: 7386773382, 9063726624

AJW- 404953

WANTED

వరంగల్ ప్రజలకు ఉద్యోగ అవకాశం. వరంగల్ పట్టణం నందు Non Woven ప్రింటింగ్ బ్యాగ్స్/Plastic Covers మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎక్స్‌క్యూటివ్ కావలెను. వరంగల్ పట్టణం వాసులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం లభించును. Note: No Fees - Direct Job (Only For Gents) విద్యార్హత: 10వ తరగతి నుండి డిగ్రీ. , వయస్సు: 25సంII నుండి 35సంII శ్రీరాజా బ్యాగ్స్, డోన్, కర్నూలు జిల్లా. Contact No: **94406 52285, 99638 62168.**

AJL_390921

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక: మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

PLOT FOR SALE

★ HNK, 100 Ft రోడ్ (తులసి బార్ దగ్గర) Two Sides 30 Ft Road, LRS, Clear Title, 50 X 45, 245 yards square Corner ప్లాట్ అమ్మబడును.సంప్ర : 9700459171

AJW-395970

HOUSE / PLOT FOR SALE

★ రెడ్డి కాలనీ - 3 లోని N/F 150 గIIల 6 రూములు గల ఇల్లు మరియు కిట్స్ ఎదురుగా 245 గIIల (40 X 55), E/F కమర్షియల్ ప్లాట్ కావలసినవారు సంప్ర : 7386679932

AJW-3805

లేడిస్ హాస్టల్ అమ్మబడును

★ నర్సంపేటలో గల నెక్కొండ రోడ్‌లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల లేడిస్ హాస్టల్ అమ్మబడును. 30 Beds, 10 Members కలరు. పూర్తి వివరాలకు సంప్ర: 9885806174

AJW-395734

HOUSE FOR RENT

★ వరంగల్ దేశాయిపేట్ రోడ్ శ్రీనివాస కాలనీలో 2BHK ఇండిపెండెంట్ హౌస్ కిరాయికి ఇవ్వబడును. Rent 10,000 Rs. Cont: 9849223070

AJW-405009

SEXOLOGIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్రII డాII ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-5944

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ

★ కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్ టెక్, MBA, M.Phil, P.hd పూర్తి Eligible for Govt & Private Jobs C/o DSR కాలేజి. HNK Cell: 9346634381

AJW-10945

గోల్డ్ ఫైనాన్స్

★ బంగారం బ్యాంకులలో గాని ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తాకట్టు లోనికి విడిపించి మేమె కొనబడును. సంప్రదించండి సెల్: 9550026206

AJW-405008

భద్రకాళి హౌసింగ్ లోన్స్

★ పర్సనల్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, పాన్‌కార్డు చేయబడును. సంప్ర : 9063016858 - WGL, 9063016859 - HNK.

AJW-2782

అక్షిత ఫైనాన్స్

★ Govt, Pvt ఉద్యోగస్తులకు పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును మరియు బిజినెస్‌లోన్స్, మార్టిగేజ్‌లోన్స్, Housing లోన్స్, పర్చేసింగ్ లోన్స్, కన్‌స్ట్రక్షన్ లోన్స్ మరియు వ్యవసాయ (అగ్రికల్చర్) లోన్స్ ఇవ్వబడును. హన్మకొండ. సంప్ర: 7287985359

AJW-395689

సినిమాఛాన్స్

● 6 చిత్రాలు నిర్మించిన మా సంస్థ 7వ చిత్రం కొరకు నూతన నటీనటులు, క్యారక్టర్, ఆర్టిస్టులు, హీరో, హీరోయిన్, ఫ్రెండ్స్ కావలెను. ఇంట్రస్ట్ ఉన్నవారే కాల్ చేయండి ఫోన్: 7337099599 AJH-11869

సినిమాఛాన్స్

★ శ్రీ సూర్య భగవాన్ మూవీస్ ప్రొడక్షన్-3 కామెడి హర్రర్ మూవీకు నూతన నటీనటులు, హీరో, హీరోయిన్స్ ఫ్రెండ్స్ క్యారెక్టర్ ఆర్టిస్టులు కావలెను. వయస్సు అనుభవం అవసరం లేదు. సంప్రII9959186285 AJH-11868

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు. - మేనేజర్


జిల్లా వ్యవసాయాధికారికి వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నేతలు

పెసరపంటలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలో ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 1300 హెక్టార్లలో రైతులు పెసర పంట సాగు చేయగా పూత, కాత లేకుండ పోయిందని, దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని టీడీపీ మండల అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, వేసిన పంటలు పండకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కొన్ని భూముల్లో వేసిన పెసరపంట ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. పెసరపంట వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి భూక్య సునితమంగీలాల్, సూతారపు వెంకటనారాయణ, రాంరెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'మోడల్ స్కూల్‌లో ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి'

నెల్లికుదురు : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో వివిధ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ తెలిపారు. 8వ తరగతిలో నాలుగు, 9లో ఐదు, 10లో ఐదు, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 10, ఎంఈసీలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 26న స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహించి సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

లోక్ ఆదాలత్‌తో నాలుగు కేసులు పరిష్కారం

మహబూబాబాద్ క్రైం : జిల్లా కోర్టులో బుధవారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో నాలుగు కేసులు పరిష్కరించి రూ.5.19 లక్షల పరిహారం అందజేసినట్లు జిల్లా జడ్జి పీవీ.రమణారావు తెలిపారు. పట్టణానికి చెందిన భూక్య చిన్నాకు చెందిన కేసు, మరిపెడ మండలం కూన్యతండాకు చెందిన సమ్మలబోయిన ఉపేంద్ర, సమ్మలబోయిన ప్రమీలకు చెందిన రెండు కేసులు, డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన రేఖ శ్రీను, రేఖ రమలకు చెందిన ఒక కేసును పరిష్కరించి పరిహారాన్ని శ్రీరాం, ఇఫ్కోటోక్యో ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి ఇప్పించినట్లు జిల్లా జడ్జి తెలిపారు. వారం మొత్తం లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

'భోజన' ఏజెన్సీలకు శిక్షణ

కేసముద్రం : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ఎమ్మార్సీలో బుధవారం వంట వండే విధానంపై ఎంఈవో ఆధ్వర్యంలో శిక్షణను నిర్వహించారు. ఈ సందర్భంగా వంట వండేవారు పరిశుభ్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వీడియో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ కేసముద్రం హెచ్‌ఎం ఎం.శాంతకుమారి, ఆర్‌పీ సమ్మెట వెంకటేశ్వర్లు, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఖాదర్, భిక్షపతి పాల్గొన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: గౌతమ్ నందా
ఎస్-2 సినిమాస్: నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, ఫిదా, ఆనందో బ్రహ్మ
వెంకట్రామ: ప్రతిక్షణం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమిని స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవిమాల్:లై,జయ జానకి నాయక
శ్రీదేవిమాల్: ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
శ్రీదేవిమాల్: నేనే రాజు నేనే మంత్రి

కాజీపేట

భవాని: జయ జానకి నాయక
శాంభవి: లై

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయజానకినాయక
లక్ష్మి : లై
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : లై

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : జయజానకినాయక
వెంకటేశ్వర : లై

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



పస్రాలో శిశువు లభ్యం

గోవిందరావుపేట(జయశంకర్ జిల్లా): అప్పుడే పుట్టిన శిశువు(ఆడపిల్ల)ను గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలో వదిలివెళ్లిన ఘటన గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. పస్రాకు చెందిన భూక్యా సారయ్య టాటామ్యాజిక్ వాహనం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి తన ఇంటి ఎదురుగా వాహనాన్ని నిలిపాడు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో శిశువు ఏడుపు వినిపించడంతో దారి వెంట వెళ్లే వారు టాటా మ్యాజిక్ వాహనంలో చూడగా శిశువు ఏడుస్తూ కనిపించింది. దీంతో సారయ్యకు తెలుపగా పోలీసులకు సమాచారం చేరవేశారు.పాప ఒంటిపై రక్తపుమరకలు ఉండటాన్ని చూస్తే అర్ధరాత్రి దాటిన తర్వాత పుట్టినట్లు స్పష్టమవుతోంది. ఈ విషయంతెలుసుకున్న పస్రా ఎస్సై మహేంద్రకుమార్ అక్కడికి చేరుకుని పాపను అంగన్‌వాడీ కార్యకర్త పద్మకు అప్పగించారు. స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించిన తర్వాత వరంగల్‌లోని శిశుగృహానికి పాపను తరలించారు.

దమ్ముంటే ప్రాజెక్టుల రీడిజైన్‌పై చర్చకు రావాలి

మోసకారి సీఎంగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడు

కేసీఆర్‌కు అవార్డు.. గిట్టుబాటు ధర అడిగిన రైతులకేమో సంకెళ్లా?

టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య

వరంగల్ సిటీ : ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దమ్ముంటే రాష్ట్రంలోనిసాగునీటి ప్రాజెక్టుల రీడిజైన్‌పై బహిరంగ చర్చకు రావాలని టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య సవాల్ విసిరారు. కాంగ్రెస్ హయంలో చేపట్టిన ప్రాజెక్టులను దురుద్ధేశంగా నిలిపివేసి వాటినే రీడిజైన్ పేరుతో వేల కోట్ల అంచనాలు పెంచిన ముఖ్యమంత్రి చర్చకు వస్తే నిజాలు నిగ్గు తేలుతాయన్నారు. హన్మకొండలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడారు.మోసాలు, అక్రమాలకు పాల్పడడంతో కేసీఆర్‌ను మించిన వారు లేరని ఆరోపించారు. మిషన్ భగీరథలో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ జరిపించాలని పొన్నాల డిమాండ్ చేశారు.

అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్షాల గొంతు నులిమేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల ప్రకటనలే తప్ప ఉద్యోగాల కల్పన లేదని మండిపడ్డారు. ఆర్టీసీలో 2013లో కాంగ్రెస్ హయంలో జరిగిన 26వేల ఉద్యోగాల క్రమబద్ధీకరణను తమ ప్రభుత్వం ఘనతగా చెప్పుకోవడంలోనే కేసీఆర్ మోసకారి అనేది తేటతెల్లం అయిందని పొన్నాల ఆరోపించారు. ఆర్టీసీలో వేలల్లో ఉద్యోగాలు భర్తీ చేశామని, ఆగస్టు 15 వేడుకల ప్రసంగంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన దానిలో నిజాలే లేవన్నారు. ఈ స్థాయిలో గతంలో ఏ సీఎం అబద్ధాలుపలకలేదని, తెలంగాణ చరిత్రలోఅబద్ధాల సీఎంగా కేసీఆర్ నిలుస్తారని విమర్శించారు. రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమీగా గతంలోనే నమోదు జరిగితే వాస్తవాలను వక్రీకరిస్తూ ఆ పేరు మార్పిడి తమ ఘనతగానే సీఎం చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య

రైతులకు సంకెళ్లా..?

ఒక్క ఎకరంలో సాగుతో కోటి రూపాయల సంపాదన కేసీఆర్‌కే సాధ్యమైందని పొన్నాల లక్ష్మయ్య ఎద్దేవా చేశారు. నాలుగేళ్ల నాటి వ్యవసాయం చేసే ఫొటోను పెట్టి కేసీఆర్ కీర్తి పొందడం విచారకరమన్నారు. ఇందుకు కేసీఆర్‌కు వ్యవసాయనాయకత్వ పురస్కారం లభించడం మరింత విడ్డూరంగాఉందన్నారు. సీఎం కేసీఆర్‌కు పురస్కారాలు... గిట్టుబాటు ధరలు అడిగిన రైతులకేమో సంకెళ్లా..? అని పొన్నాల ధ్వజమెత్తారు. రైతులు ఆత్మహత్యలకు గురయ్యారు... వడ్డీ మాఫీ జరగలేదు... విత్తన కంపెనీలచే మోసపోయారు... వీటన్నింటికి ప్రతిఫలమా కేసీఆర్‌కు పురస్కారం అని పొన్నాల లక్ష్మయ్య విరుచుకుపడ్డారు.

మంత్రి కేటీఆర్ కూడా తండ్రికి తగ్గట్టుగా అబద్ధాలలో ఘనుడని పొన్నాల ఆరోపించారు. గత పాలకుల వల్ల తెలంగాణ అభివృద్ధి కాలేదంటున్న మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్వే ప్రాజెక్టు, ఐటీ రంగంలో హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం వంటివి ఎవరి హయంలో జరిగాయో తెలుసుకోవాలన్నారు. అలాగే ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నిలుపుకోలేని టీఆర్ఎస్‌ను ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని పొన్నాల లక్ష్మయ్య అన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏదీ? : గండ్ర

వరంగల్ మహానగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్న సీఎం కేసీఆర్ మాట ఏమైందని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ హయంలో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తే టీఆర్ఎస్ సర్కార్ దానిని ఆమోదించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, టీపీసీసీ కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, ఈవీ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే భువనగిరి ఆరోగ్యం, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాక్షికంగా కూలిన రామప్ప పరివార శివాలయం

వెంకటాపురం(రామప్ప): జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలోని సుప్రసిద్ధ రామప్ప దేవాలయం సమీపంలో ఉన్న పరివార శివాలయం బుధవారం పాక్షికంగా కూలిపోయింది. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పూర్తిగా విస్మరించడంతో చెట్లు, పుట్టలు పెరిగిపోవడంతో ఒకవైపు వంగి ఉంది. పురావస్తుశాఖ నిర్లక్ష్యం వల్ల ఆలయం కూలిపోయిందని స్థానికులు అంటున్నారు. భారీ వృక్షాలను తొలగించినట్లయితే ఆలయంలో పూజలు జరిగే పరిస్థితి ఉండేదని చెప్పారు. గతంలో ఆలయంలోని శివలింగాన్ని గుప్తనిధుల వేటలో భాగంగా పూర్తిగా తవ్వి పక్కన పడేశారన్నారు. కొన్ని రోజుల క్రితం రామప్ప తూర్పు ప్రాకారం(ప్రహరీ) కూలిపోగా పరివార ఆలయాల పరిస్థితి కూడా అదేవిధంగా మారుతోంది. యునెస్కో గుర్తింపు కోసం నివేదిక పంపిన నేపథ్యంలో పరివార ఆలయాల రక్షణకు పురావస్తు శాఖ అధికారులు మరిన్ని చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.



కూలిన శివాలయం

‘బొగత’లో పర్యాటకుల వీరంగం

అటవీశాఖ సిబ్బందిపై దాడి

ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు

వాజేడ(జయశంకర్‌జిల్లా): వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో గల బొగత జలపాతం వద్ద విధులు నిర్వర్తిస్తున్న అటవీశాఖ సిబ్బంది, ఔట్ సోర్సింగ్ వలంటీర్లపై పర్యాటకులు దాడి చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. వరంగల్ పట్టణానికి చెందిన 20 మంది పర్యాటకులు బొగత జలపాతం అందాలను వీక్షించేందుకు వచ్చారు. ఈ క్రమంలో జలపాతం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు గేట్ వద్ద టికెట్ తీసుకోవాలని, వాహనాల్లో మద్యంబాటిళ్లు ఉండడంతో అటవీశాఖ సిబ్బంది లోపలికి అనుమతించకపోవడంతో వారు దుర్భాషలాడారు. దీంతో ఇరువురు కొంతసేపు ఘర్షణ పడ్డారు. 20 మంది పర్యాటకులు ఎఫ్‌డీవో హుస్సేన్, ఔట్‌సోర్సింగ్ వలంటీర్లు బాలకృష్ణ, అనిల్, శివనాథ్‌లపై చేయి చేసుకున్నారు. దీంతో అటవీశాఖ రేంజర్ వాజేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ 20 మంది పర్యాటకులను స్టేషన్‌కు పిలిపించి వారిలో దాడి చేసిన ఆరుగురికి బ్రీత్ ఎనలైజన్ పరీక్ష చేశారు. మద్యం సేవించి బొగతకు రావడమే కాకుండాఅక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిపై దాడి చేసినట్లు తేలడంతో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, కొంతకాలంగా జలపాతం వద్ద పర్యాటకులు విధులు నిర్వర్తిస్నున్న సిబ్బందిపై దాడులు చేయడం పరిపాటిగా మారింది. మద్యం లోపలికి అనుమతించడం లేదని, తమకు కొంతమంది అధికారులు తెలుసంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని అటవీశాఖ సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా జలపాతం వద్ద పటిష్ట రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



పర్యాటకుల దాడిలో గాయపడిన అటవీశాఖ సిబ్బంది

జంగాకు మరో అవకాశం

31 వరకు కొనసాగిస్తూ హైకోర్టు ఉత్తర్వులు

రద్దుపై ట్రిబ్యునల్‌ను ఆశ్రయించే అవకాశం కల్పించిన కోర్టు

ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ జీవన్ పాటిల్

హన్మకొండ టౌన్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ జంగా రాఘవరెడ్డికి పదవిలో కొనసాగేందుకు మరో అవకాశం లభించింది. హైకోర్టు బుధవారం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జంగా రాఘవరెడ్డి పాలకవర్గం ఈనెల 31 వరకు పదవిలో కొనసాగనుంది. కాగా, గత నెల మొదటి వారంలో డీసీసీబీ పాలకవర్గాన్ని ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసిన రాష్ట్ర సహకార శాఖ రిజిస్ట్రార్ 19 వరకు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు.ఈనోటీసులను సవాల్ చేస్తూ జంగా రాఘవరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. గత జూలై 20న జంగాకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన హైకోర్టు ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు వారం రోజులు గడువు ఇచ్చి అనంతరం పది రోజుల తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ ఉత్తర్వులు రెండు రోజుల ముందు వరకు కూడా పాలకవర్గానికి అందలేదని అధికారిక సమాచారం.

ఈలోగా ఈ నెల 16న పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమకు గత నెల 20న ఇచ్చిన కోర్టు ఉత్తర్వులు అందలేదని, తమపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వకుండానే రద్దు చేయడం సరికాదని జంగా రాఘవరెడ్డి మంగళవారం హైకోర్టును మరోసారి ఆశ్రయించారు. జంగా ఫిర్యాదును స్వీకరించిన కోర్టు ఈ నెల 31 వరకు కొనసాగే అవకాశం కల్పించడంతో పాటు పాలక వర్గాన్ని రద్దు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై కోఆపరేటివ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించేందుకు అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని జంగా ఒక ప్రకటనలో ధృవీకరించారు.

బాధ్యతలు తీసుకున్న రూరల్ కలెక్టర్..

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రత్యేక అధికారిగా వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బుధవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 16న డీసీసీబీ పాలకవర్గాన్ని రద్దు చేసిన ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రద్దు ఉత్తర్వులు ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయనే విషయమై స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికి బుధవారం కలెక్టర్ బాధ్యతలు చేపట్టడం విశేషం. వారం రోజుల అనంతరం రద్దు ఉత్తర్వులు అమలయ్యే అవకాశం ఉంటుందని ప్రచారం సాగుతున్న క్రమంలో జంగా రాఘవరెడ్డి పాలకవర్గానికి ఈ నెల 31 వరకు కొనసాగే అవకాశం లభించడం, ఈ క్రమంలోనే కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బాధ్యతలు చేపట్టడం చర్చనీయాంశమైంది. ఈ విషయమై శాఖ అధికారులను వివరణ కోరగా పాలకవర్గాన్ని కొనసాగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు బ్యాంకుకు చేరలేదని పేర్కొనడం గమనార్హం. జంగా రాఘవరెడ్డికి అవకాశం ఇచ్చినందున ప్రశాంత్ జీవన్ పాటిల్ అదనపు బాధ్యతల్లో కొనసాగుతారా? లేదా? అనే విషయమై గురువారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

మేడారంలో వనదేవతలకు ప్రత్యేక పూజలు



కన్నెపల్లిలో పూజా సామగ్రిని శుద్ధి చేస్తున్న ప్రధాన పూజారి కాక సారయ్య


తాడ్వాయి(జయశంకర్ జిల్లా) : తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ దేవతలకు కన్నెపల్లిలో కాక వంశీయులు, మేడారంలో సిద్దబోయిన వంశీయులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. గత బుధ, గురువారాల్లో మగ కార్తెను పురస్కరించుకుని ఆదివాసీలసంప్రదాయం ప్రకారం పొట్ట పండుగను నిర్వహించారు. దీనిని పురస్కరించుకుని తిరుగువారం పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. కన్నెపల్లిలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య దేవతల వస్తువులను శుభ్రపరిచి పసుపు కుంకుమ అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మేడారంలోని సమ్మక్క దేవాలయంలో ప్రధాన పూజారి సిద్దబోయిన మునీందర్, పూజారులు కొక్కెర కృష్ణయ్య, మల్లెల ముత్తయ్య, సిద్దబోయిన లక్ష్మణ్‌రావు, సమ్మయ్య, వసంతరావు అమ్మవారి ప్రతిమలకు పసుపు కుంకుమలు అలంకరించి డోలు వాయిద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగువారం పండుగను ఘనంగా జరుపుకున్నారు. దీంతో ఆయా వంశస్థులు దేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

వేధింపులకు పాల్పడిన హాస్టల్ కుక్ అరెస్టు

గార్ల(మహబూబాబాద్ జిల్లా) : బయ్యారం మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో ఓ బాలుడిని లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న కుక్‌ను బుధవారం అరెస్టు చేశారు. బయ్యారంలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో కాంట్రాక్ట్ కుక్‌గా పనిచేస్తున్న సూర్నపాక రాము అదే హాస్టల్‌లో ఏడో తరగతి చదువుతున్న బాలుడిని కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నాడు. కుక్ రాము చేస్తున్న వెకిలిచేష్టలకు బయపడిన బాలుడు విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాడు. దీంతో బాలుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా రాముపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు బయ్యారం ఇన్‌చార్జి సీఐ రాజయ్య తెలిపారు.

అక్షర వాచస్పతి స్మరణలో..

● నేడు దాశరథి రంగాచార్య జయంతి ● వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు ● ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్



చిన్నగూడూరు/గార్ల (మహబూబాబాద్ జిల్లా) : అక్షర వాచస్పతి.. ఆధ్యాత్మిక మార్క్సిస్టు.. జాగిర్దారీ వ్యవస్థపై గళమెత్తిన మగధీరుడు.. తెలంగాణ సాయుధ పోరాటయోధుడు.. ఇలా ఎన్నెన్ని భిన్న విభిన్న విశేషణాలను వినియోగించినా.. అవన్నీ అమరేది ఒకే ఒక్కరికి! తెలంగాణ జనజీవనంపై చెరగని ముద్రవేసిన ఆ మహాకవే మన దాశరథి రంగాచార్య. ఓ వైపు తుపాకీ పట్టి రజాకార్లపై పోరు సలుపుతూనే.. మరోవైపు పురాణేతిహాసాలు చేతపట్టి ఆధ్యాత్మిక తత్వ పరిశీలకుడి గాను మారారాయన. ఈ రెండింటినీ సమపాళ్లలో పుణికిపుచ్చుకున్న వైవిధ్యభరిత వ్యక్తిత్వం ఆయనది. 1928 ఆగస్టు 24న ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో వెంకటచార్యులు-వెంకటమ్మ దంపతులకు రంగాచార్య జన్మించారు. గురువారం ఆయన జయంతిని ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా సాహితీప్రియులు, తెలంగాణవాదులు ఏర్పాట్లుచేశారు. రంగాచార్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈవిషయం సర్కారు పెద్దలకు వినిపించేలా గళం విప్పాల్సిన బాధ్యత సాహితీవేత్తలు, తెలంగాణవాదులు, సాహితీ సంఘాలపై ఉంది.

గార్ల జగీర్దార్‌లోనే ఉద్యమ ప్రస్థానం

దాశరథి రంగాచార్య ప్రత్యక్ష ఉద్యమానికి ప్రప్రథమంగా నాంది పలికింది గార్ల జాగిర్దార్ సంస్థానంలోనే. చిన్నగూడూరు నాటి గార్ల సంస్థానం పరిధిలో ఉండేది. రంగాచార్య తన సోదరుడు కృష్ణమాచార్యతో కలిసి సుమారు దశాబ్దాన్నర కాలం గార్లలో జీవించారు. 15వ ఏటనే నిజాం ప్రభుత్వం రంగాచారిని అరెస్టు చేసి జైలులో పెట్టింది. పోలీసు నిర్బంధం నుంచి తప్పించుకున్న ఆయన 1948 పోలీసు చర్య వరకు అజ్ఞాతంలో గడుపుతూ నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. ఎన్నో రచనలు చేశారు.

వేదనాయకపురం భూస్వాములపై పోరు

గార్ల తహసీల్దార్ నూరుద్దిన్‌షాకు విశ్వాసపాత్రుడైన బిషఫ్ అజరయ్యపై దాశరథి రంగాచార్య తొలి పోరుసలిపారు. వేదనాయకపురం బిషఫ్ అజరయ్యకు వేలాది ఎకరాల భూమి ఉండేది. ఆ భూముల్లో అరకలు కట్టించి తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన ధీరుడు రంగాచార్య. ఈ ఘటనను సవాల్‌గా తీసుకున్న నిజాం ప్రభుత్వం తెలంగాణ సాయుధ గెరిల్లా సైన్యంపై మూకుమ్మడి దాడి చేసి బయ్యారం అటవీ ప్రాంతంలోని సుద్దరేవు వద్ద ఎన్‌కౌంటర్‌కు పాల్పడింది. నిజాం నవాబులకు పెనుసవాల్ విసిరిన పోరాట యోధుడిగానూ దాశరథి రంగాచార్య పేరెన్నిక గన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన 14వ ఆర్థిక సంఘం పరిశీలకులు

గీసుగొండ(వరంగల్ రూరల్ జిల్లా) : గీసుగొండ మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామమైన గందేవిపల్లిని 14వ ఆర్థిక సంఘం కేంద్ర పరిశీలకులు ప్రదోష్‌శర్మ, తాఖీర్‌ఖాన్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సుబ్రమణ్యస్వామి, కిషన్‌సింగ్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా 2015 నుంచి 2017 వరకు గ్రామంలో ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేసిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కాగా, సంఘం నిధులతో గందేవిపల్లిలో నీటి సరఫరా, శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టినట్లు సర్పంచ్ ఇట్ల శాంతి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళి కేంద్ర పరిశీలకులకు వివరించారు. అనంతరం వారు ట్రైయినింగ్ సెంటర్‌ను, ఈజీఎస్ పనులను, ఓడీఎఫ్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి డీపీవో అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో సాయి చరణ్, ఈవోపీఆర్డీ రవీంద్రారెడ్డి, కార్యదర్శి విమల, కూచన ప్రకాష్, ఎంసీవో సురేష్, వార్డుసభ్యులు, అభివృద్ధి కమిటీల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఒగ్లాపూర్ జీపీ రికార్డులను పరిశీలన..

దామెర : మండలంలోని ఒగ్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర పంచాయతీ శాఖకు చెందిన ప్రత్యేక బృందం జీపీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో నర్మద,ఈవోపీఆర్‌డీ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల విజేతల ఎంపిక

శాయంపేట(వరంగల్ రూరల్ జిల్లా) : తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలకు సంబంధించి విజేతలను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గడీల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం, సహ అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం నాడు..నేడు..రేపు' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా, అధిక సంఖ్యలో వ్యాసాలు అందినట్లు పేర్కొన్నారు. న్యాయనిర్ణేతల సమక్షంలోపరిశీలించగా, మొదటి బహుమతి తుమ్మల మోహన్ రావు(హైదరాబాద్), ద్వితీయ బహుమతి శివరాత్రి శ్రీనివాస్(వరంగల్ రూరల్), తృతీయ బహుమతి చింతిరెడ్డి రమ్యశ్రీ(భద్రాద్రి కొత్తగూడెం), కన్సోలేషన్ బహుమతులు చిందం రమేష్(కరీంనగర్), కె.మధునయ్య(జయశంకర్ జిల్లా), సిహెచ్.ఆకాంక్ష(జమ్మికుంట)లను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.విజేతలకు సెప్టెంబర్ 2వ వారంలో హన్మకొండలో నిర్వహించే కార్యక్రమంలో ప్రశంసా పత్రం, శాలువా, మెమోంటోలు అందజేస్తామని పేర్కొన్నారు.

భద్రకాళి ఆలయంలో ప్రమాదం







భద్రకాళి ఆలయంలో ధ్వంసమైన వాహనాలు, ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పూజకు వచ్చిన కారు అదుపుతప్పి..

ఆరుగురు భక్తులకు తీవ్రగాయాలు

మట్టెవాడ(వరంగల్): వరంగల్‌లోని భద్రకాళి ఆలయానికి పూజ కోసం వచ్చిన ఓ కొత్త కారు అదుపుతప్పి భక్తుల పైకి దూసుకెళ్లిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మట్టెవాడ ఎస్ఐ నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం... హన్మకొండకు చెందిన పరుచూరి శివాజి కొత్తగా కొనుగోలు చేసిన బ్రీజా కారుకు పూజ చేయించేందుకు భద్రకాళి దేవాలయానికి వచ్చాడు. పూజా కార్యక్రమాలు పూర్తిచేసిన తరువాత అర్చకుడు వాహనం స్టార్ట్ చేయమని చెప్పడంతో బ్రేక్‌పై కాలు వేయబోయి ఎక్స్‌లేటర్‌పై వేశాడు.దీంతో కారు అదుపు తప్పి ఆలయ ప్రాంగణంల భక్తుల పైకి దూసుకె ళ్లింది. ఈ ఘటనలో అక్కడే మరొక కొత్త కారుతో పూజ కోసం వేచి ఉన్న భూపాలపల్లికి చెందిన ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ఆరుగురికి బలమైన గాయాలు కాగా, రెండు ద్విచక్ర వాహనాలు, మరో కొత్త కారు సైతం దెబ్బతింది.

ఈ ప్రమాదంలో గాయపడిన భక్తులు భూపాలపల్లి కృష్ణాకాలనీకి చెందిన ప్రశాంత్, గోపి, వీరన్న, ధారావత్ శౌరిక్(రెండు సంవత్సరాల బాలుడు), ప్రవళికతో పాటు భిక్షాటన చేసే మహిళ చంద్రమ్మను వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహారావు తెలిపారు.

సబ్సిడీ గొర్రెల విక్రయంలో ఐదుగురిపై కేసు

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో అందజేసిన సబ్సిడీ గొర్రెలను మండలంలోని మహమూద్‌పట్నంలో బుధవారం విక్రయిస్తుండగా కేసముద్రం పోలీసులు పట్టుకున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మహమూద్‌పట్నం గ్రామానికి చెందిన తొగరి నవీన్, ఐలయ్య, యాకబోయిన వెంకన్నలకు ప్రభుత్వం సబ్సిడీ కింద మూడు గొర్రెల యూనిట్లను మంజూరు చేసింది. ఈ యూనిట్లలోని 60 గొర్రెలను జత రూ.7వేల చొప్పున రూ.2.10లక్షలకు సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన శ్రీశైలంకు విక్రయించారు. వీటిని తరలించేందుకు శ్రీశైలం డ్రైవర్ రాజశేఖర్‌ను వెంటబెట్టుకుని టాటా ఏస్ వాహనాన్ని తీసుకువచ్చాడు. గొర్రెలను వాహనంలో ఎక్కించుకుని వెళుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు గ్రామ శివారులోని మూడావత్ తండా వద్ద పట్టుకున్నారు. విచారణ అనంతరం గొర్రెలను విక్రయించిన తొగరి నవీన్, ఐలయ్య, యాకబోయిన వెంకన్నతో పాటు కొనుగోలు చేసిన శ్రీశైలం, ఆటోడ్రైవర్ రాజశేఖర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

కాళేశ్వరాలయ రాజగోపురాన్ని పరిశీలించిన నిట్ ప్రొఫెసర్



ఆలయ రాజగోపురాన్ని పరిశీలిస్తున్న నిపుణుడు

మహదేవపూర్(జయశంకర్ జిల్లా): మహదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ రాజగోపురంపై మూడు నెలల క్రితం పిడుగు పడి పాక్షికంగా దెబ్బతినగా వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్ రామశేషు, గన్నేశ్వర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రాజగోపురం పెద్దగా దెబ్బతినలేదని కేవలం ఆర్నమెంట్ డిజైన్ మాత్రమే దెబ్బతిన్నదని తెలిపారు. దీనిపై నివేదిక తయారు చేసి అధికారులకు ఇస్తానని వెల్లడించారు. శ్రీకాళేశ్వరముక్తీశ్వర స్వామి ఆలయ రాజగోపురానికి బుధవారం సీసీ కెమెరాలను అమర్చారు. ఆలయంలో ఇప్పటికే సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ ఆలయానికి వచ్చే వారిని ఆలయం నుంచి వెళ్లే వారితో పాటు పరిసరాలపై నిఘా ఉండేందుకు ఈ కెమెరాలను అమర్చారు.

మెడికల్ ల్యాబుల్లో ఆరోగ్య శాఖ అధికారుల తనిఖీలు

బయ్యారం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బయ్యారంలో బుధవారం వైద్య బృందం తనిఖీలు నిర్వహించింది. స్థానిక ప్రైవేటు ఆస్పత్రులతోపాటు బస్టాండ్ సెంటర్, గాంధీసెంటర్లలోని మెడికల్ ల్యాబ్‌లలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ల్యాబరేటరీ నిర్వాహకులు ఎలాంటి అర్హతలు లేకుండా వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కేవలం ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేపట్టాల్సిన గర్భ నిర్ధారణ పరీక్షలు ఈ ల్యాబ్‌లలో చేపడుతున్నట్లు వైద్య బృందం తనిఖీల్లో వెల్లడైంది. నిబంధనలు ఉల్లంఘిస్తూ ల్యాబ్‌ల నిర్వహణ చేస్తున్న వారిపై నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు మిజిల్స్, రుబెల్లా జిల్లా ప్రోగ్రాం అధికారి రాజేష్ తెలిపారు. తనిఖీల్లో శ్రీనివాస్, కృష్ణార్జున్‌రావు, గోవర్ధన్, రవి, ఇస్మాయిల్, నవీన్ పాల్గొన్నారు.

ఇక పోస్టాఫీసుల్లోనే పింఛన్ పంపిణీ

● బీవోలకు పూర్తయిన శిక్షణ ● నేటి నుంచి పంపిణీ షురూ..


బీవోలకు శిక్షణ ఇస్తున్న చంద్రశేఖర్

బయ్యారం: ఇప్పటి వరకు వివిధ బ్యాంకుల ద్వారా ఆసరా పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ఇక నుంచి పోస్టాఫీస్ ద్వారా పింఛన్ తీసుకోనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పింఛన్ లబ్ధిదారుల ఖాతాలన్నీ ఇప్పటికే బ్యాంకు నుంచి పోస్టాఫీస్‌కు బదిలీ కాగా పోస్టాఫీసుల్లో సంబంధిత బీవో (బ్రాంచ్ ఆఫీసర్)లకు పీవోటీడీ మిషన్ల వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. మండల వ్యాప్తంగా అన్ని రకాలు కలుపుకొని మొత్తం 5600 పింఛన్లు ఉన్నాయి. ఇందుకు గాను సబ్ ఫోస్టాఫీసు పరిధిలోని 8 బ్రాంచీ ఫోస్టాఫీసుల పరిధిలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు. ఏపీ ఆన్‌లైన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన మండల కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ బీవోలకు పీవోటీడి మిషన్లపై శిక్షణ కల్పిస్తున్నారు. ఈ శిక్షణ మంగళవారంతో పూర్తయింది. శుక్రవారం నుంచి లబ్ధిదారులకు పోస్టాఫీసుల్లో పింఛన్ అందజేత సేవలు అందుబాటులోకి రానున్నాయని బయ్యారం ఎస్‌పీఎం రామచారి పేర్కొన్నారు.

2019 ఎన్నికల్లో 'రెడ్యా'కు గుణపాఠం తప్పదు

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రామచంద్రునాయక్


ముల్కలపల్లి సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రునాయక్

డోర్నకల్ : ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇన్‌చార్జి రామచంద్రునాయక్ అన్నారు. మండలంలోని చిలుకోయాలపాడు, అందనాలపాడు, రావిగూడెం, ముల్కపల్లి, డోర్నకల్ గ్రామాల్లో బుధవారం పార్టీ కార్యాకర్తల సమావేశం నిర్వహించారు. ఆయాగ్రామాల్లో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పని చేసిన రెడ్యా మోసం చేసి టీఆర్ఎస్‌లో చేరారని విమర్శించారు. నియోజకవర్గంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల అవినీతి భాగోతంలో రెడ్యా జైలుకు పోతారనే భయంతోనే అక్రమాస్తులను కాపాడుకునేందుకే అధికార పార్టీలో చేరారని ఆరోపించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే ప్రజల బతుకులు బాగుపడుతాయని టీఆర్ఎస్‌ను గెలిపిస్తే సీఎం మాత్రం ప్రజల బతుకులను బజారున వేశారని ఆరోపించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు ధరంసోతు బిక్నానాయక్, మహబూబాబాద్ జడ్పీటీసీ బి.వెంకన్న, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సుచిత్ర, ధరంసోతు జగదీష్, అచ్చమ్మ, తలారి రవికాంత్, రత్నాకర్‌రెడ్డి, భట్టునాయక్, కోబల్‌నాయక్, దోమల లక్ష్మణ్, ప్రవీణ్, లక్ష్మిబాయి పాల్గొన్నారు.

మానుకోటలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి


తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

డోర్నకల్ : మానుకోటలోనే గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కొత్తదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి రైలు మార్గంతో, రవాణ సౌకర్యం ఉందని ప్రభుత్వ ఖాళీ స్థలం కూడ అధికంగా ఉందని యూనివర్సిటీకి అన్ని విధాలుగా అనుకూలంగా ఉందన్నారు. ములుగు ప్రాంతానికి తరలించాలని ప్రయత్నిస్తే దశలవారిగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాసగాని నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతితోనే కాలుష్య నివారణ

కురవి: ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్లనే కాలుష్యాన్ని నివారించవచ్చని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కళాజాత బృందం నాయకుడు కె.అజయ్‌కుమార్ అన్నారు. మట్టి గణపతి పూజిస్తే జరిగే లాభాలను కురవి జడ్పీఎస్ఎస్‌లో విద్యార్థులకు బుధవారం నాటకప్రదర్శనల ద్వారా వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్‌తో చేసిన విగ్రహాలతో నీరు కాలుష్యం అవుతుందని, తద్వారా శ్వాసకోశ, జీర్ణకోశ వ్యాదులు సంబవించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం రవికుమార్, ఓ.వెంకటయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలల్ని పునర్నిర్మించాలి

కురవి: మండల కేంద్రంతోపాటు కాంపెల్లి జడ్పీఎస్, నలెల్ల ప్రాథమిక పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని, వీటిని పునర్నించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల స్థితిగతులపై బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలలు కనీస ప్రమాణాలను పాటించడంలేదని, ఫిట్‌నెస్‌లేని వాహనాలు, లైసెన్సులు లేని డ్రైవర్లను వినియోగిస్తున్నారని ఆరోపించారు. సర్వేలో రఘు, రాము, సురేష్, మౌనిక, చందు పాల్గొన్నారు.

సామూహిక సెలవు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ

బయ్యారం : సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కోరుతూ ఉపాధ్యాయ సంఘాలు బుధవారం బయ్యారంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని వారుడిమాండ్ చేశారు. సెప్టెంబర్1న సామూహికంగా సెలవు దినంగా పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రవీందర్, రవి, ఉప్పలయ్య, శశిధర్‌నాయక్, రూప్లా, కృష్ణ, రామకృష్ణ, పాల్గొన్నారు.

వెంకటప్పయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

బయ్యారం: పీడితజన పక్షపాతి వేములపల్లి వెంకటప్పయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బయ్యారం సొసైటి చైర్మన్ రామగిరి భిక్షం పిలుపు నిచ్చారు. స్థానిక వెంకట్రామయ్య విజ్ఞాన భవనంలో బుధవారం జరిగిన భిక్షం వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతు బయ్యారం అభివృద్ధిలో వేములపల్లి అడుగుజాడలు ఇక్కడి ప్రజలు మరువరని కొనియాడారు. ఈ సభలో ఎన్డీ డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు, జగ్గన్న, ఊకేపద్మ, సర్పంచ్ కవిత, రంగయ్య, సత్యం, రాకేష్, మధు పాల్గొన్నారు.

భీమునిపాదం ప్రాంతాన్ని పరిశీలించిన డీఎఫ్‌వో

గూడూరు రూరల్: మండలంలోని సీతానగరం శివారు భీమునిపాదం పర్యాటక ప్రాంతాన్ని బుధవారం డీఎఫ్‌వో కిష్టగౌడ్, స్థానిక అధికారులు పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి సంబంధితశాఖ అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో సారయ్య, డీఎఫ్‌వో సారయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఏటీఎఫ్ ధర్నాను విజయవంతం చేయాలి

కొత్తగూడ: ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట ఈనెల 28న ఏటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని తుడుందెబ్బ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రవి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ జీవో 3కు అనుబంధంగా నియామాకాలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. రాజు, రవి, నాగేష్, చిన్నరవి, బాలరాజు, దేవేందర్, విజయ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కారోబార్ మృతి


మృతిచెందిన సోమనారయణ

తొర్రూరు: మండలంలోని మడిపెల్లి గ్రామ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలకుర్తి గ్రామ పంచాయతి కారోబార్ మృతి చెందినట్లు తొర్రూరు ఎస్సై డి.రమణమూర్తి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతి కారోబార్ చిదురాల సోమనారాయణ(48) బైక్‌పై తొర్రూరుకు వస్తుండగా మహబాద్ వైపు వెళ్తున్న లారీ వేగంగా ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య ఉమ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

'బీసీలకు నిధులు కేటాయించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న గంధసిరి శ్రీనివాస్

కురవి : జనాభా ప్రాతిపదికన బీసీలకు రూ.6వేల కోట్ల నిధులు కేటాయించాలని, బీసీ సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకురావాలని సబ్‌ప్లాన్ జిల్లా ప్రదాన కార్యదర్శి గంధసిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కురవిలో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లయినా బీసీల జనాభా లెక్కలు తేల్చలేదన్నారు. పేద బీసీలకు మూడెకరాల భూమితో పాటు, సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. బుక్క నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్‌ప్లాన్ నాయకులు బాజ సైదులు, చిన్నం భాస్కర్, బుక్క నాగరాజు, దిడ్డి శ్రీనివాస్, కానుగంటి వీరన్న, దడిగల రవి, విశ్వనాథం, వీరయ్య, కట్ల కృష్ణ, రామన్న, చారి, శ్రీను పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు 33 మంది ఎంపిక


జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గార్ల : మహారాష్ట్రలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు గార్ల నుంచి 33 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. జూన్‌లో నాగర్‌కర్నూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 33 మందిని ఎంపిక చేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్ పోటీల్లో వీరంత ప్రతిభను కనపర్చి అవార్డులు సాధించారు. ఈనెల 25నుంచి 28 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ సాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరుపున పాల్గొనున్నారని స్టూడెంట్ ఒలంపిక్స్ జిల్లా కార్యదర్శి ఎస్. భరత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి : సీఐ రాజయ్య


మొక్కలు నాటుతున్న సీఐ రాజయ్య

డోర్నకల్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని డోర్నకల్ సీఐ రాజయ్య తెలిపారు. మండలంలోని పెరుమాండ్లసంకీస గ్రామంలో బుధవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మొక్కలను నాటడం ద్వారా ఎన్నో ప్రయోజనాలున్నాయని తెలిపారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో 15వేల మొక్కలను నాటాలని లక్ష్యం నిర్ధేశ్యంగా 18వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శెట్టివెంకన్న, హెచ్‌ఎం ఆంగోతు లక్ష్మా, శ్రీనివాసరావు, గౌస్, వేణు,శోభా, యశోధ, స్వప్న పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు



విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ అమ్రపాలి

వరంగల్ కల్చరల్: ఈ నెల 25 నుంచి అర్బన్ జిల్లావ్యాప్తంగా వినాయకచవితి వేడుకలకు ప్రజలంతా భక్తిభావంతో జరుపుకోవాలని కలెక్టర్ ఆమ్రపాలి సూచించారు. ఇందుకు అన్ని శాఖలు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆమె కోరారు. సెప్టెంబర్ 3న జరిగే నిమజ్జనానికి ముందస్తుగా ఏర్పాట్లు చేయాలన్నారు. బుధవారం అర్బన్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. హన్మకొండలోని బంధం చెరువు, పద్మాక్షిగుండం, చిన్న వడ్డేపల్లి చెరువు, కోట చెరువు, రంగం చెరువు, కట్టమల్లన్న చెరువు, బెస్తం చెరువు, హసన్‌పర్తి చెరువల వద్ద నగర పరిసరాల్లోని వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిమజ్జన తటాకాల వద్ద ప్రత్యేక ప్లాట్‌ఫామ్స్ ఏర్పాటు, క్రేన్ సౌకర్యాలను కల్పించాలని సాగునీటి పారుదల, మత్స్యశాఖ, గనుల శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం కాకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా వివిధ శాఖల తరపున పనిచేసే ఉద్యోగుల వివరాలు సేకరించి, వారికి భోజనవసతిని కల్పించాలని కలెక్టర్ దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను తనకు, సీపీకి అందించాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో అంబులెన్స్‌ను కూడా అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారిని కోరారు. గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతిని తీసుకోనివారు ఇచ్చిన ఆదేశాలకు లోబడి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ శృతిఓఝా, జేసీ దయానంద్, డీఆర్‌ఓ కే.శోభ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేయిస్తంభాల గుడిలో వేడుకలపై పోస్టర్ ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ వేముల శ్రీనివాస్

వరంగల్ కల్చరల్: వరంగల్ మహానగరంలోని ప్రసిద్ధ చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో 49వ మహా గణపతి నవరాత్రి వేడుకలు ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 2 వరకు పెద్దఎత్తున నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల విశేషాలతో కూడిన కరపత్రాన్ని స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వద్దిరాజు రాజేందర్‌రావు మాట్లాడారు. కాకతీయుల కాలం నాటి మూల ఉత్తిష్ట గణపతికి ప్రతి రోజు బృహస్పతి గ్రహ అనుగ్రహానికై ప్రాచీన కోనేరు నుంచి తీర్థాభిషేకం నిత్యం అలంకరణతో వేడుకలు నిర్వహిస్తామన్నారు. 39వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల తొమ్మిది రోజులు నిత్యాన్నదానం నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

భారీ మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తాం : గంగు

ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ 25న ఉదయం 5 గంటలకు ఉత్తిష్ట మూల గణపతికి ప్రాచీన కోనేరు నీటిచే అభిషేకం నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తామన్నారు. గణపతి నవగ్రహ పూజలు, కలుష స్థాపన, మండపారాధన, ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠాపన, అఖండ దీపారాధన, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కంజుల మహేష్ సహకారంతో లోక కల్యాణార్థం గణపతి నవగ్రహ రుద్రయాగం నిర్వహిస్తామన్నారు. స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రేశ్వరాలయంలో భారీ మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి పూజారాధనలు చేయడం అభినందనీయమన్నారు. మట్టి విగ్రహాలనే పూజించాలని ఆయన భక్తులకు సూచించారు. గౌరిశెట్టి శంకర్ నారాయణ, చొల్లేటి కృష్ణమాచారి, గంద్రాతి రాజు, నిత్య హోమకర్త కంజుల మహేష్ పాల్గొన్నారు.

36 ఏళ్లుగా 'ఆదిదేవా' అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు



కేసముద్రం రైల్వేస్టేషన్ ఆవరణలో ఆదిదేవా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన గణేష్ మండపం

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా): ఎవరి వద్దకు వెళ్లి చందాలు వసూలు చేయకుండా గత 36 ఏళ్లుగా స్టేషన్ కేసముద్రం రైల్వేస్టేషన్ ఆవరణలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తోంది ఆదిదేవా వెల్ఫేర్ అసోసియేషన్. ఇది ఏర్పాటైన కొత్తలో(2011) కుల, మతాలకతీతంగా 78 మంది సభ్యులు ఉండేవారు. ప్రస్తుతం ఈసంఖ్య 205కు చేరింది. ప్రతి సభ్యుడు నెలకు రూ.200 చొప్పున పొదుపు జమ చేస్తున్నారు. ఇలా వసూలైన డబ్బులను అవసరం ఉన్నవారికి రుణాలిచ్చి వాటిపై వచ్చిన వడ్డీతో రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ సహకారంతో గణేష్ ఉత్సవాలకు కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో ఈ సంఘం ఖర్చులతో సభ్యులంతా ఒకసారి తిరుపతి యాత్రకు వెళ్లగా మరోసారి 100 గ్రాముల వెండి నాణెం చొప్పున పంపిణీ చేశారు. ఈ ఏడాది ఉత్సవాల అనంతరం సెప్టెంబర్ 8న మళ్లీ తిరుపతి యాత్రతోపాటు 100 గ్రాముల వెండి నాణెం ఇచ్చేందుకు నిర్ణయించారు.

ఈసారి ఎన్నెన్నో ప్రత్యేకతలు

- ఈ నవరాత్రి ఉత్సవాలకు మండపం, వినాయక ప్రతిమ అలంకరణ కోసమే రూ.2.5లక్షలు వెచ్చిస్తున్నారు.
- నిమజ్జనమునకు రూ.లక్ష కేటాయిస్తారు.
- గణేష్ మండపం వద్ద ఈనెల 26న హన్మకొండ సప్తస్వర మ్యూజిక్ అకాడమీ ఎమ్డీ.లాయఖ్ అహ్మద్‌చే అన్నమాచార్య కీర్తనల ఆలాపన కార్యక్రమం ఉంటుంది.
- 28న కోదాడ చిల్లంచెర్ల భాస్కర్‌చే భజన కార్యక్రమం, 8వ రోజు లక్ష ఉండ్రాళ్లు, 9వ రోజున లక్షపుష్పార్చన ఇవేగాక బెలున్, ఫలాలు, కూరగాయలుతో అలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు.
- గతేడాది వినాయకుని లడ్డును వేలంలో రూ.1.18లక్షలకు వోలం బుచ్చిలింగం సొంతం చేసుకున్నారు. ఈసారి ఎంత పోటీ ఉంటుందోననే ఆసక్తి ఉంది.
- రూ.35వేల విలువైన బంగారు పూతతో ఉన్న వెండి జంజెం వినాయక విగ్రహానికి ఏర్పాటు చేయనున్నట్లు అసోసియేషన్ బాధ్యులు తేరాల శ్రీనివాస్, మంచెన శ్రీనివాస్, రావుల మురళి, వోలం రమేష్, తోట మధు, మన్నె శ్రీహరి, తేరాల శ్యాం, ఎమ్డీ.షబ్బీర్ తెలిపారు.



రావయ్యా గణపయ్య

ఆదిదేవుడు.. లంబోదరుడు.. గణపయ్య.. గణేషుడు.. ఇలా ఏ పేరుతో పిలిచినా పలికి, భక్తకోటికి ఎదురయ్యే విఘ్నాలను పటాపంచలు చేసే కృపామయుడు వినాయకుడు. తమ మొర ఆలకించి, కోర్కెలు తీర్చే దైవానికి వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వాడవాడలా గణపతి మండపాలు వెలిశాయి.. నేటి సాయంత్రం కల్లా విగ్రహాలు కొని, మండపాల వద్దకు చేర్చడంపై భక్తులు దృష్టిసారించారు. ఈనేపథ్యంలో వరంగల్ నగరంలోని ఎంజీఎం రోడ్‌లో వినాయక విగ్రహాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. మొత్తంమీద సర్వత్రా వినాయక చవితి సందడి సంతరించుకుంది.

• రేపు వినాయక చవితి •

మట్టెవాడ(వరంగల్ అర్బన్ జిల్లా)

సర్వత్రా గణేష్ ఉత్సవాల సందడి మొదలైంది. వాడవాడన విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. తొలి పూజలు అందుకునే గణపయ్య కొలువుతీరే మండపాలు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయి. మండపాల నిర్వాహకులు వారి అభిరుచులకు అనుగుణంగా విగ్రహాలు కొనడంతో పాటు మండపాలను ఏర్పాటు చేయిస్తున్నారు. వరంగల్ నగరంలో ఒక్కో మండపం నిర్మాణానికి రూ.50 వేల నుంచి లక్ష దాకా ఖర్చు చేస్తున్నారు. చిన్న మండపాల నిర్మాణానికి రూ.10 వేల నుంచి 20 వేల దాకా ఖర్చు చేస్తున్నారు. నగరంలో ఎంజీఎం రోడ్డు, సెంట్రల్ జైలు నుంచి ములుగురు రోడ్డు వరకు, రంగంపేట ప్రాంతంలో, రామన్నపేట, ఎస్వీఎన్ రోడ్డు, కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో, ఖిలావరంగల్ రోడ్డు, ఎనుమాముల రోడ్డులో విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. విగ్రహాల ధరలు సుమారు రూ.3వేల నుంచి మొదలై ఆయా విభిన్న శైలి, ఎత్తును (ఫీట్లు) రూ. 30 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. మట్టి విగ్రహాలకు ఈ ఏడాది మంచి డిమాండ్ ఉంది. వరంగల్ కల్పలత సూపర్ బజారు ఆవరణంలో, మున్సిపల్ కార్పొరేషన్ సమీపంలో మట్టి విగ్రహాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మట్టి విగ్రహాల ధరలు విపరీతంగా ఉన్నాయని కొనుగోలు దారులు చెబుతున్నారు. మట్టి విగ్రహాలకు సుమారు 4 ఫీట్ల విగ్రహానికి రూ. 8 వేల వరకు ధర ఉందని, మంచి ఆకర్షణ రూపంలో ఉన్న విగ్రహాలకు అధికంగా ధరలు ఉన్నాయని వాపోతున్నారు.

భవంతులు, రాజగోపురాల నమూనాలతో..

గణేష్ ఉత్సవాలలో భాగంగా పిన్నవారివీధి, దుర్గేశ్వరాలయ వీధి, పాత బీట్‌బజార్, కాశిబుగ్గ, గిర్మాజిపేట, బట్టలబజార్, కొత్తవాడ, హన్మకొండ అంబేద్కర్ సెంటర్, హన్మకొండ చౌరస్తా, టైలర్ స్ట్రీట్, కొతూర్తు జెండా, కాజీపేట, సిద్ధార్థనగర్ తదితర ప్రాంతాల్లో మండపాలను నిర్వాహకుల అభిరుచుల మేరకు నిర్మిస్తున్నారు. ముఖ్యంగా వివిధ రకాల దేవాలయాలు, అందమైన భవంతులు, పురాతన కట్టడాలు, రాజగోపురాల తరహాల్లో నిర్మించేందుకు లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. కొన్ని మండపాలలో భారీ సెట్టింగ్‌లలో మండపాలను నిర్మించడంతోపాటు డెకరేషన్ చేస్తున్నారు. విద్యుత్తు దీపాలంకరణ బారీగా ఏర్పాటు చేస్తున్నారు. వీటికితో అందమైన పూలకుండిలను ఏర్పాటు చేస్తున్నారు.

'గ్రేటర్'లో 1800 విగ్రహాల ఏర్పాటు..

గ్రేటర్ వరంగల్ పరిధిలో సుమారు 1500 నుంచి 1800ల వినాయక విగ్రహాల ఏర్పాటు జరుగుతుందని ఉత్సవ సమితి నిర్వాహకులు చెబుతున్నారు. ప్రతి వాడవాడన వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులు విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇస్తు సమీప పోలీసు స్టేషన్ నుంచి అనుమతులు తీసుకోవాలని సూచిస్తున్నారు.

• వినాయక చవితి ఉత్సవాలకు వాడవాడలా వెలుస్తున్న మండపాలు

• ఊపందుకున్న విగ్రహాల కొనుగోళ్లు • ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం

గణేశ్ ఉత్సవాలపై సీపీ సమీక్ష



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

వరంగల్ అర్బన్ క్రైం : గణేశ్ నవరాత్రులతో పాటు నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వరంగల్ నగర సీపీ సుధీర్‌బాబు సూచించారు. బుధవారం కమిషనరెట్ కార్యాలయంతో పోలీసు అధికారులతో సీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. సీపీ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు గణేశ్ మండపాల వద్దకు వెళ్లి ఉత్సవ కమిటీలకు తగు సూచనలు చేయాలని అన్నారు. మండపాల వద్ద రాత్రి, పగలు సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. గణేశ్ నిమజ్జనం రోజున చిన్నవడ్డేపల్లి చెరువు, పద్మాక్షిగుండం, కోటచెరువు, బందం చెరువు, ఉర్సు చెరువు, కట్టమల్లన్న చెరువుల వద్ద ఒక రోజు ముందుగానే క్రేయిన్‌లను అమర్చుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, సిటిజన్ వలింటర్ల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. రౌడీషీటర్ల సేవలను బందోబస్తులో వినియోగించుకోవాలన్నారు. డీసీపీలు వేణుగోపాల్‌రావు, ఇస్మాయిల్, వెంకన్న, ఏసీపీలు పాల్గొన్నారు.





వరంగల్‌లోని ఎంజీఎం వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణపతి విగ్రహాలు

• చిట్టి చేతులు.. మట్టి విగ్రహాలు



మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న ఎస్‌ఎంఆర్ స్కూల్ విద్యార్థులు

వడ్డేపల్లి: పలకా బలపం పట్టిన చిన్నారులు పర్యావరణ పరిరక్షణలోనూ మేముసైతం అంటూ చేయి చేయి కలిపారు. ఒకే రోజున వేయి మట్టి విగ్రహాలను తయారు చేసి పర్యావరణ ప్రేమికుల ప్రశంసలను అందుకున్నారు. హన్మకొండ కేఎల్‌ఎన్ రెడ్డి కాలనీలోని ఎస్‌ఎంఆర్ ప్లే వే స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో వేయి మట్టి వినాయక విగ్రహాలను బుధవారం ఒక్క రోజున తయారు చేశారు. పాఠశాల ఆధ్వర్యంలో వీటిని హన్మకొండలోని ప్రధాన కూడళ్లలో పెట్టి భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నేడు(గురువారం) మట్టి వినాయక విగ్రహాలతో విద్యార్థులు హన్మకొండలో ర్యాలీ నిర్వహించి, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యతకపై అవగాహన కల్పిస్తారని కరస్పాండెంట్ వెలగందుల ముక్తీశ్వర్ తెలిపారు.

• 16 ఏళ్లుగా.. మట్టి వినాయకుడే..



మట్టి వినాయక విగ్రహాలను తయారుచేస్తున్న విద్యార్థులు

పర్వతగిరి(వరంగల్ రూరల్ జిల్లా): ఊరంతా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తుంటే.. కల్లెడ రూరల్ స్కూల్‌లో మాత్రం మట్టి ప్రతిమలే పూజలు అందుకుంటాయి. ఈ ఆనవాయితీ గత 16 ఏళ్లుగా(2001 నుంచి) ఆ బడిలో నడుస్తోంది. తాము తయారుచేసిన మట్టి విగ్రహాలను కల్లెడలో ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. ఈ బడిలో ఏటా వినాయక చవితికి ముందే ఐదుగురు టీచర్లు, ఉత్సాహవంతులైన విద్యార్థులతో కలిసి కమిటీలను ఏర్పాటుచేస్తారు. చెరువునుంచి రేగడిమట్టిని సేకరించి మట్టివిగ్రహాలను విద్యార్థులతో తయారుచేయించే ప్రక్రియను కమిటీ పర్యవేక్షిస్తుంది. ఆర్డీఎఫ్ నిర్వహిస్తున్న వనితా అచ్యుతాపాయ్ కళాశాలలో సైతం 2007 నుంచి మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. కళాశాల ప్రారంభించిన నాటి నుంచే మట్టి విగ్రహాలనే వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి



పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో పాఠశాలలో మట్టి వినాయకవిగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నాం. నేను పాఠశాలకు 2000 సంవత్సరంలో వచ్చాను. అనంతరం 2001 నుంచే మట్టి విగ్రహాలను ఏర్పాటుచేస్తున్నాం. మాతో పాటు కళాశాల నిర్వాహకులు సైతం మట్టివిగ్రహాలనే ప్రతిష్ఠిస్తున్నారు. ఇలా ప్రతీఒక్కరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిస్తే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు.

- శ్రీధర్, హెచ్‌ఎం, కల్లెడ రూరల్ స్కూల్

• మట్టి గణపయ్య విగ్రహాల తయారీలో విద్యార్థులు





మట్టి వినాయక విగ్రహాలను తయారుచేస్తున్న విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా పర్యావరణ మిత్ర అవార్డు అందుకుంటున్న పాఠశాల యాజమాన్యం(ఫైల్)

హసన్‌పర్తి(వరంగల్ అర్బన్ జిల్లా): వరంగల్ నగర పరిధిలోని 56వ డివిజన్‌లోని హసన్‌పర్తి సుజాత విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు గత 11 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహాలు తయారుచేసి, ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాల వాడకంతో కలిగే కాలుష్యంపైనా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలతో కరపత్రాలను రూపొందించి పంపిణీ చేస్తున్నారు. ఇందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సహకరిస్తున్నారు. హసన్‌పర్తి, మునిపల్లి, గంటూర్‌పల్లి, పెంబర్తి గ్రామాలను దత్తత తీసుకుని మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్తులకు ఉచితంగా అందజేస్తున్నారు ఈ పాఠశాల విద్యార్థులు. పర్యావరణ స్పృహ, పాఠశాల నిర్వహించిన కార్యక్రమాలను గుర్తించిన సెంటర్‌ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ (సీఈఈ) పర్యావరణ మిత్ర అవార్డును దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా అందించింది. 2011 నుంచి ఇప్పటివరకు 5 సార్లు పర్యావరణ మిత్ర అవార్డులను అందుకున్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

పర్యావరణ పరిరక్షణే మా పాఠశాల ధ్యేయం. 2003లోనే ఎన్‌జీసీ యూనిట్‌ను స్థాపించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ సంవత్సరం మొక్కల పంపిణి, మట్టి విగ్రహాల పంపిణీని మొదలుపెట్టాం. విద్యార్థులతో మట్టి విగ్రహాలను తయారు చేయించి, ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని కాలుష్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. ఉచిత మట్టి వినాయక విగ్రహాల కోసం 98665 74875లో సంప్రదించొచ్చు.

- ఆకుతోట శాంతారాంకర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించి నందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్విమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగిల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ జంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్దిపేట)
సి) నవీపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డ్-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మంధన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జో(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్‌ఎస్‌వి తరిణి
బి) ఐఎన్‌ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్‌ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్‌ఎస్‌వి తల్వార్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుదాషెవ్' ఇటీవల ఏ దేశం తరఫున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహైల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లేట్ క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేధోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృత పర్షిన్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఓరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) ఛత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్
34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యానా

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ఠక్కర్
సి) మేరీకోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరీకోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపీచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝరియా ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బీసీపీఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అస్సాం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బీసీపీఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబీఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బీ/ ఎల్ఎల్ఎం/ బీటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: w w

ఎన్‌బీసీసీ

ఎన్‌బీసీసీ ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: w w

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
